
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 14 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 13/ పేజీలు : 8 / వెల : రూ.5/-

మీటర్ పెరుగుతోంది.. ఇక చెమటలు కక్కాల్సిందే..



## కూటమి నేతలు గ్రామాల్లోకి
# వెళ్లే పరిస్థితి లేదు

వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు..

- ఎన్నికలు హామీలు నిలబెట్టుకోకపోతే చొక్కాలు పట్టుకోవాలని కూటమి నేతలే ఎన్నికల ముందు చెప్పారు
- ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటిని పూర్తిగా పక్కనపెట్టేశారు..
- బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కాస్త బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అయ్యింది
- ప్రజలు కూటమి నేతల కాలర్ పట్టుకునే పరిస్థితి వచ్చింది
- రాష్ట్రంలో స్కామ్‌లు తప్ప ఏమీ జరగడంలేదన్నారు వైఎస్ జగన్...
- యధేచ్ఛగా ఇసుక స్కాం, లిక్కర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారు..
- వైసీపీ నేతలను తీవ్రవాదులపై పెట్టే కేసులను వేధించి జైళ్లలో పెట్టారని మండిపాటు
- చట్టవిరుద్ధంగా, అన్యాయాలు చేసేవారెవ్వరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరికలు
- జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా...: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

2 లో

టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వెళ్లే వెళ్లే పరిస్థితులు లేవని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు హామీలు నిలబెట్టుకోకపోతే చొక్కాలు పట్టుకోవాలని కూటమి నేతలే ఎన్నికల ముందు చెప్పారన్నారు. కొన్నాళ్లుగా వేర్వేరు జిల్లాల నేతలతో సమావేశమవుతూ వస్తున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా నాయకులతో సమావేశమయ్యారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు వాటిని పూర్తిగా పక్కనపెట్టేశారని జగన్ ఆరోపించారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కాస్త బాబు ష్యూరిటీ, మోసం గ్యారంటీ అయ్యిందన్నారు. ప్రజలు కూటమి నేతల కాలర్ పట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో స్కామ్‌లు తప్ప ఏమీ జరగడంలేదన్నారు వైఎస్ జగన్. యధేచ్ఛగా ఇసుక స్కాం, లిక్కర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారని విమర్శించారు. వైసీపీ నేతలను తీవ్రవాదులపై పెట్టే కేసులను వేధించి జైళ్లలో పెట్టారని మండిపడ్డారు. చట్టవిరుద్ధంగా, అన్యాయాలు చేసేవారెవ్వరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తప్పు చేసినవారిని చట్టంముందు నిలబెడతామన్నారు. **జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసా...** జగన్ 1.0 ప్రభుత్వంలో ప్రజలకు



## హైదరాబాద్ జర్నీలో ఇదొక
# మైలురాయి..

మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, మైక్రోసాఫ్ట్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆ తర్వాత క్యాంపస్ అంతా తిరిగి పరిశీలించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది.


ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఇందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలుంటాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభించారు. అనంతరం క్యాంపస్ అంతా తిరిగి పరిశీలించారు సీఎం రేవంత్.

..2వ పేజీలో

## రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం...
# ప్రపంచానికి చాటింది

రూ.41 కోట్లు పలికిన ఒంగోలు జాతి గిత్త..

- సీఎం చంద్రబాబు హర్షం
- ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటింది
- ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయి
- రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ
- పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి:** ప్రపంచ వేదికపై ఒంగోలు గిత్త తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒంగోలు గిత్త రూ.41కోట్లు పలకడం శుభపరిణామమన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక వారసత్వం ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. ఒంగోలు గిత్తలు ఉన్నత జన్యువులు, బలానికి ప్రసిద్ధి చెందాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతిని పరిరక్షిస్తూ పాడి రైతులను ఆదుకోవడానికి కృషి చేస్తోందని వెల్లడించారు. మిలమిల మెరిసే తెల్లటి శరీరం.. చలి, వేడిని తట్టుకునే శరీరతత్వం.. చూపరులను ఆకట్టుకునే మూపురం.. రంకెల్లో రాజసం.. ఒంగోలు జాతి పశువుల పేరెత్తగానే జంతు ప్రేమికుల కళ్లెదుట కదలాడే దృశ్యాలివి. అటువంటి వాటికి పుట్టినిల్లు ప్రకాశం జిల్లా. బ్రెజిల్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ఒంగోలు జాతి గిత్త (వియాటినా-19) ఏకంగా రూ.41 కోట్ల ధర పలికింది.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ...
# అరెస్ట్..!

విజయవాడకు తరలింపు..

- గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నారు
- ఈ నెల 20న వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ మీద తీర్పు రావాలి
- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కొద్దిరోజుల కిందట ఊహించని ట్విస్ట్
- గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్..
- సత్యవర్ధన్ హఠాత్తుగా పిటిషన్ విత్‌డ్రా చేసుకోవడం ఇప్పటికే సంచలనమైంది
- సత్యవర్ధన్‌ను బెదిరించడం వల్లే కేసు విత్‌డ్రా చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి
- ఇటు హైదరాబాద్‌లో వంశీని అదుపులోకి తీసుకోవడం సంచలనంగా మారింది
- సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనే ఇప్పుడు వల్లభనేని వంశీ అరెస్ట్ అయినట్టు తెలుస్తోంది
- ఈ నెల 20న వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ మీద తీర్పు రావాలి



గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఆయన్ని అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసే అయితే.. ఈ నెల 20న వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ మీద తీర్పు రావాల్సి ఉంది..

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని విజయవాడ పటమట పోలీసులు హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఆయన్ని అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తున్నారు. వంశీపై %దీమీ సెక్షన్ 140(1), 308, 351(3), రెడ్ విత్ 3(5) కింద కేసులు నమోదు చేశారు పోలీసులు. అలాగే వంశీపై ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసు.. కిడ్నాప్, హత్యాయత్నం, బెదిరింపు కేసులు కూడా పెట్టారు. అటు వంశీపై కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్టాసిటీ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన భార్యకు నోటీస్ ఇచ్చారు పటమట పోలీసులు. ఇదిలా ఉంటే.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో కొద్దిరోజుల కిందట ఊహించని ట్విస్ట్ చోటు చేసుకుంది. గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన సత్యవర్ధన్.. కేసు వెనక్కు తీసుకుంటున్నట్లు అఫిడవిట్ దాఖలు చేశారు. సత్యవర్ధన్ హఠాత్తుగా పిటిషన్ విత్‌డ్రా చేసుకోవడం ఇప్పటికే సంచలనమైంది. సత్యవర్ధన్‌ను

..2లో..

## కృష్ణలంక పీఎస్‌లో కొనసాగుతున్న
# క్వశ్చన్ అవర్..

వంశీపై ప్రశ్నల వర్షం

గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించినట్లు వంశీపై ఆరోపణలు ఉన్నాయి. దాడి కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న సత్యవర్ధన్.. ఇటీవల విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక న్యాయ స్థానంలో హాజరై తనకు ఈ కేసుతో సంబంధం లేదంటూ అఫిడవిట్ సమర్పించారు.



కృష్ణలంకలో క్వశ్చన్ అవర్ కంటిన్యూ అవుతోంది. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అరెస్టైన గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నాలుగు గంటలకు పైగా విచారిస్తున్నారు పోలీసులు. ఎందుకు ? ఏమిటి ? ఎలా ? అంటూ పదుల సంఖ్యలో ప్రశ్నలు సంధిస్తున్నారు. వంశీ కన్ఫెషన్ రికార్డ్ చేస్తున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఆ తర్వాత వంశీని విజయవాడ ఎస్సీ-ఎస్టీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. కృష్ణలంక పోలీస్ స్టేషన్ బయట జరిగిన హైడ్రామా మధ్య

..2వ పేజీలో

# కృష్ణలంక పీఎస్‌లో కొనసాగుతున్న క్వశ్చన్ అవర్..

**(మొదటిపేజి తరువాయి)** వంశీ భార్యను స్టేషన్‌లోకి అనుమతించారు పోలీసులు. ఇక వంశీనికి కలిసి బయటకొచ్చిన భార్య పంకజశ్రీ కీలక వ్యాఖ్యలు చేశారు. పోలీసులు కేసు వివరాలు చెప్పట్లేదంటున్నారు. రిమాండ్‌లోకి తీసుకున్నప్పుడు అన్నీ విషయాలు చెబుతామని సమాధానమిచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికీ ఎలాంటి FIR నమోదు కాలేదని తెలిపారు పంకజశ్రీ. అంతకుముందు స్టేషన్ బయట పోలీసులతో వాగ్వాదానికి దిగారు వైసీపీ నేతలు. ఏ కేసులో అరెస్ట్ చేశారో చెప్పాలంటూ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లాయర్లు సైతం పోలీసుల తీరును తప్పుబట్టారు. ఇక కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో %దీమీ% సెక్షన్లు 140(1), 308, 351(3), రెడ్‌విత్ 3(5) కింద వంశీపై కేసు నమోదు చేశారు పోలీసులు. వైసీపీ అధికారంలో ఉండగా గన్నవరం టీడీపీ కార్యాలయంపై



జరిగిన దాడి కేసులోనూ వంశీ %ూ%71గా ఉన్నారు. ఫిబ్రవరి 13, గురువారం ఉదయం 5 గంటలకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని వంశీ ఇంటికి వెళ్లిన పడమట పోలీసులు%ౌ%6గంటలకు ఆయన్ను అరెస్ట్ చేసి భార్యకు నోటీసులిచ్చారు. 7 గంటలకు గచ్చిబౌలి నుంచి విజయవాడకు బయల్దేరారు. 10 గంటల 45 నిమిషాలకు సూర్యాపేట దగ్గర బ్రేక్‌ఫాస్ట్ అనంతరం 12 గంటలకు విజయవాడ చేరుకున్నారు. 12 గంటల 45 నిమిషాలకు భవానీపురంలో వంశీని వేరే వాహనంలోకి ఎక్కించి కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక అప్పట్నుంచి విచారణ కొనసాగుతూనే ఉంది. వల్లభనేని వంశీకి బెయిల్ వస్తుందా? లేదంటే రిమాండ్‌కి తరలిస్తారా? ఒకవేళ వంశీని రిమాండ్‌కి తరలిస్తే.. కస్టడీ పిటిషన్ వేయాలని భావిస్తున్నారు పోలీసులు. వంశీని కనీసం వంద రోజులైనా జైలులో ఉంచాలని వేర్వేరు కేసులు పెడుతున్నారని ఆరోపించారు ఆయన తరపు న్యాయవాది. సత్యవర్ధన్‌కు వంశీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్..

**(మొదటిపేజి తరువాయి)** బెదిరించడం వల్లే కేసు విత్‌డ్రా చేసుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఇవాళ కోర్టులో విచారణ జరగబోతోంది. ఇదిలా ఉంటే.. ఇటు హైదరాబాద్‌లో వంశీని అదుపులోకి తీసుకోవడం సంచలనంగా మారింది. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులోనే ఇప్పుడు వల్లభనేని వంశీ అరెస్ట్ అయినట్టు తెలుస్తోంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసే అయితే.. ఈ నెల 20న వంశీ దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ మీద తీర్పు రావాల్సి ఉంది..

## కూటమి నేతలు గ్రామాల్లోకి...

# వెళ్లే పరిస్థితి లేదు

**(మొదటిపేజి తరువాయి)** ఇచ్చిన హామీలను అమలు చేయడంపైనే ఫోకస్ చేశామన్నారు. తమ కంటే ఎక్కువ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. మేనిఫెస్టోను చెత్తబుట్టలోకి విసిరేశారని జగన్ మండిపడ్డారు. జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు తోడుగా



ఉంటామన్నారు. వాళ్లకు అన్ని విధాలుగా తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. మార్చి నాటికి స్థానిక సంస్థలకు నాలుగేళ్ల పదవీకాలం ముగియబోతోందని.. తమ వాళ్లని పదవుల్లో కూర్చోబెట్టడానికి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ప్రయత్నిస్తారని జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలపై మరిన్ని దొంగకేసులు పెడతారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ రెండే రెండు మున్సిపాలిటీలు గెలిచిందని.. ప్రజాస్వామ్యానికి కట్టుబడి, ఆ ఫలితాలను గౌరవించామన్నారు జగన్. అయితే టీడీపీ తప్పుడు సంప్రదాయాలకు పాల్పడుతోందన్నారని ఆరోపించారు. గతంలో ముసలమ్మ కూడా బటన్లు నొక్కుతుందన్న చంద్రబాబు.. ఇప్పుడు ఎలా నొక్కాలో చెవిలో చెప్పాలంటున్నారని విమర్శించారు. చంద్రబాబు చెప్పిన ప్రతి పథకం అబద్ధం, మోసం అని ఆరోపించారు. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కినా మనకే ఈ పరిస్థితి ఉంటే.. ఇచ్చిన మాటను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉంటుందో అని కామెంట్ చేశారు. మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేనని, అందరూ ధైర్యంగా ఉండాలని వైసీపీ నేతలకు ధైర్యం చెప్పారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులకు

# కీలక అప్‌డేట్.. ఎన్నాళ్లకెన్నాళ్లకు!

**దాదాపు ఏడాది తర్వాత గ్రూప్ 2 అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కీలక అప్‌డేట్ ఇచ్చింది. ప్రిలిమ్స్ తర్వాత అతీగతీ లేకుండా పోయిన మెయిన్స్ పరీక్షలను ఎట్టకేలకు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించింది. దీనిలో భాగంగా తాజాగా హాల్ టికెట్లను కూడా జారీ చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13 జిల్లాల్లో మరో రెండు వారాల్లో మెయిన్స్ పరీక్షలు నిర్వహించనుంది..**

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసింది. త్వరలో నిర్వహించనున్న గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను ఈ రోజు (ఫిబ్రవరి 13) విడుదల చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లను అభ్యర్థులు ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని అందులోని సూచనలను పాటించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష జనవరి 5వ తేదీన నిర్వహించవల్సి ఉంది. కానీ అప్పట్లో మెగా డీఎస్సీ హడావిడిలో ఈ పరీక్ష నిర్వహణ సాధ్యంకాదని కమిషన్ వాయిదా వేసింది. అయితే నాటకీయ పరిణామాల దృష్ట్యా మెగా డీఎస్సీ ప్రకటన వెలువడకపోగా మరింత ఆలస్యమైంది. ఇందుకోసం వాయిదా వేసిన గ్రూప్ పరీక్ష కూడా చాలా రోజుల వరకు వాయిదా పడింది. మరోవైపు టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాలన్నీ బిజీగా మారనున్నాయి. అందుకే ఈ పరీక్షలన్నింటికంటే ముందుగానే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని భావించిన కమిషన్.. ఆ మేరకు ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించాలని నిర్ణయించింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు ఫిబ్రవరి 23న మొత్తం 13 జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి. పేపర్ 1 ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు, పేపర్ 2 పరీక్ష సాయంత్రం 3 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించనుంది. కాగా గత ప్రభుత్వ హాయంలో గతేడాది డిసెంబర్ 7న గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను విడుదల చేయగా.. అనంతరం రెండు నెలల వ్యవధిలోనే అంటే ఈ ఏడాది ఫిబ్రవరి 25న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. ఈ పరీక్షకు 4,83,535 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,04,037 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏప్రిల్ 10న గ్రూప్ 2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. ఇందులో 92, 250 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పటి వరకూ గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష తేదీని రెండు సార్లు వాయిదా పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 23వ తేదీన మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. కాగా మొత్తం 905 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే.



## వాలెంటైన్స్ డే కాదు..సరికొత్త నినాదం ఎంచుకున్న

# వీహెచ్‌పీ, విశ్వహిందూ పరిషత్..!

**ఫిబ్రవరి 14 వాలంటైన్స్ డే.. అయితే ఇది మన కల్చర్ కాదంటున్నాయి భజరంగ్‌దళ్, వీహెచ్‌పీలు. వాలెంటైన్స్ డే కాదు.. వీర జవాన్ల దినోత్సవం అంటోంది భజరంగ్ దళ్. ప్రేమికుల దినోత్సవం జరుపుకోవడానికి వీల్లేదంటున్నాయి. ప్రేమ జంటలు కనిపిస్తే.. కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తామంటున్నాయి. పేరెంట్స్‌కు సైతం ఇన్‌ఫామ్ చేస్తామంటున్నారు భజరంగ్‌దళ్ కార్యకర్తలు.**

ప్రేమికుల రోజు ఫిబ్రవరి 14 అనగానే ప్రేమికులు బయట, పార్కుల్లో తిరగాలంటే భయపడతారు. ఎందుకంటే బజరంగ్ దళ్ కార్యకర్తలు కనిపించిన యువ జంటలకు పెళ్లి చేయిస్తారని భయం..! పార్కులు రోడ్ల వెంట జంటలు కనిపిస్తే తాళి కట్టాలని బలవంతం




చేస్తారన్న భయాందోళన యువత బయటకు రావాలంటేనే భయపడుతుంటారు. అయితే తామేమి పెళ్లిళ్లు చేసే కార్యక్రమాలు పెట్టుకోలేదని ఫిబ్రవరి 14 అంటే పుల్వామా ఘటనలో అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్ గా కార్యక్రమాన్ని నిర్వహించడమే తమ లక్ష్యమని బజరంగ్ దళ్ నేతలు స్పష్టం చేశారు. ప్రేమికుల రోజున బ్యాన్ వాలెంటెన్స్ డే %-% ప్రమోట్ వీర జవాన్ దివస్ అంటూ నినాదాన్ని వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నేతలు ఇస్తున్నారు. తాము నిజమైన ప్రేమకు వ్యతిరేకులం కాదని, కానీ ప్రేమికుల రోజు పేరుతో వికృత చేష్టలు చేసే విష సంస్కృతికి మాత్రమే వ్యతిరేకమని బజరంగ్ దళ్ కన్వీనర్ శివరాములు అన్నారు. పార్కుల్లో పబ్బుల్లో ఏదైనా క్లబ్బుల్లో ఇతర ప్రైవేటు వాలెంటైన్స్ డే కార్యక్రమాలు పెడితే తప్పకుండా అడ్డుకుంటామని బజరంగ్ దళ్ నేతలు హెచ్చరించారు. యువతీ యువకులంతా అమరులైన వీర జవాన్లను స్మరించుకుని వీర జవాన్ దివస్‌లో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సంయుక్తంగా యువతకు విజ్ఞప్తి చేసింది. ప్రేమ ముసుగులో విశృంఖల చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని అన్నారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ, ఫిబ్రవరి 14న అమరవీరుల సంస్మరణంగా నిర్వహించుకోవాలని కోరారు. భరతమాత సేవలో తరిద్దాం అంటూ పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం..

**మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన..**

**కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. అంతకుముందు ఫిబ్రవరి 9న రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే.. గవర్నర్ రాష్ట్రపతి తో భేటీ అయ్యారు.. అనంతరం కేంద్ర ప్రభుత్వం మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.**




కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.. అంతకు ముందు ఫిబ్రవరి 9న రాష్ట్ర ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే.. గవర్నర్ రాష్ట్రపతి తో భేటీ అయి నివేదికను అందజేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం మణిపూర్ లో రాష్ట్రపతి పాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

## మీటర్ పెరుగుతోంది.. ఇక చెమటలు కక్కాల్సిందే..

**3 రోజుల వాతావరణం ఇలా**

**ఎండలు అప్పుడే దంచికొడుతున్నాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతున్నాయి. పొద్దున్న వేడి.. రాత్రి చలితో జనాలు ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే 3 రోజులు ఏపీలో వాతావరణం ఎలా ఉండబోతోంది.. వాతావరణ శాఖ ఇచ్చిన అలర్ట్ ఏంటి.? ఇప్పుడు తెలుసుకుందామా..**



దిగువ ట్రోపోఆవరణంలో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో పడమటి, వాయువ్య దిశగా.. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో తూర్పు, ఆగ్నేయ దిశగా గాలులు వీస్తున్నాయి. అటు రాష్ట్రంలోనూ పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్‌లు ఎక్కువగానే నమోదయ్యాయి. ఈ తరుణంలో వాతావరణ శాఖ వచ్చే 3 రోజులు పలు కీలక సూచనలు అందించారు.

**రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు : ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ఉ% యానాం:- ఈరోజు, రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ : ఈరోజు, రేపు:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. పొగమంచు ఒకటి లేదా రెండు కురిసే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**ఎల్లుండి:-** పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా కంటే 2 నుంచి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

**రాయలసీమ : ఈరోజు, రేపు, ఎల్లుండి:-**

పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణముగా కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది.

# హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి..

## మైక్రోసాఫ్ట్ నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ గచ్చిబౌలిలో మైక్రోసాఫ్ట్ కొత్త క్యాంపస్ ప్రారంభించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, మైక్రోసాఫ్ట్ ఇండియా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆ తర్వాత క్యాంపస్ అంతా తిరిగి పరిశీలించారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో తమ క్యాంపస్ ను విస్తరించింది. గచ్చిబౌలిలో 1.1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అధునాతన ప్రమాణాలతో కొత్త భవనం నిర్మించింది. ఇందులో 2,500 మంది ఉద్యోగులకు సరిపడే సదుపాయాలుంటాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం మైక్రోసాఫ్ట్ కొత్త భవనం ప్రారంభించారు. అనంతరం క్యాంపస్ అంతా తిరిగి పరిశీలించారు సీఎం రేవంత్.**

హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ మరో కొత్త క్యాంపస్‌ను ప్రారంభించుకోవడం గర్వంగా ఉందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాద్ జర్నీలో ఇదొక మైలురాయి అని చెప్పారు. మైక్రోసాఫ్ట్, హైదరాబాద్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉందన్నారు. హైదరాబాద్ నుంచి గ్లోబల్ ఇన్నోవేషన్, ఇంపాక్ట్‌ను మైక్రోసాఫ్ట్ క్రియేట్ చేసిందన్నారు సీఎం. మైక్రోసాఫ్ట్ విస్తరణతో యువతకు మరిన్ని ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 1.2 లక్షల మందికి పైగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శిక్షణను అందించేందుకు మూడు కొత్త ప్రోగ్రాంలను ప్రకటించింది. ADVANTA(I)GE TELANGANA ప్రోగ్రాం పేరిట మైక్రోసాఫ్ట్ 500 ప్రభుత్వ పాఠశాలల్లో AI కోర్సును పరిచయం చేసేందుకు AI ఫౌండేషన్స్ అకాడమీ ప్రారంభిస్తోంది. దీంతో దాదాపు 50 వేల మందికి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుంది. AI-ఇండస్ట్రీ ప్రో పేరుతో మరో కార్యక్రమాన్ని చేపడుతుంది. రాష్ట్రమంతటా 20,000 మంది పరిశ్రమల నిపుణులకు నైపుణ్యాలను నేర్పిస్తుంది. AI-గవర్న్ ఇనీషియేటివ్ పేరుతో రాష్ట్రంలోని దాదాపు 50 వేల మంది ప్రభుత్వ అధికారులకు %ూ×%, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ప్రొడక్టివిటీ వంటి కీలకమైన




రంగాలలో శిక్షణ ఇస్తుంది. తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ లో AI సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్థాపించనుంది. AI నాలెడ్జ్ హబ్‌తో పాటు AI అభివృద్ధికి క్లౌడ్-ఆధారిత మౌలిక సదుపాయాలు ఇందులో ఉంటాయి. రాష్ట్రంలో వేలాది మంది ఉద్యోగులకు ఉపయోగ పడేలా రీసెర్చ్, కేస్ స్టడీస్, ఉత్తమ పరిశోధన పద్ధతులు అందు బాటులో ఉంచుతుంది. అర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధితో పాటు రాష్ట్రంలో హైపర్ స్కేల్ AI డేటా సెంటర్లలో తన పెట్టుబడులను రెట్టింపు చేస్తామని మైక్రోసాఫ్ట్ ప్రకటించింది. రాబోయే సంవత్సరాల్లో వీటికి అదనంగా రూ. 15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. దీంతో హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌కు అతిపెద్ద డేటా హబ్‌గా అవతరించనుంది. ఈ ప్రణాళికలకు సంబంధించి మైక్రోసాఫ్ట్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైక్రోసాఫ్ట్ ప్రతినిధులను అభినందించారు.

## ఆలయాల పాలకమండలి ఏర్పాటుకు

# రంగం సిద్ధం

**మహానంది ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** జిల్లాలోని పలు ఆలయాలకు సంబంధించి పాలకమండలి ఏర్పాటుకు రంగం సిద్ధమైనట్లు విశ్వాసనీయ సమాచారం. మహానంది




దేవస్థానం తో పాటు, సూర్య నంది, కృష్ణ నంది మరియు వివిధ గ్రామాల్లోని గ్రూప్ టెంపుల్ ఆలయాలకు సంబంధించి పాలకమండలి నియామకం కొరకు రహస్యంగా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. గ్రూపులుగా ఏర్పడి మా వారికి కావాలంటే కాదు మా వర్గం వారికి కావాలని ఒక నాయకుని వద్ద చెవిలో జోరీ గల్లా చాట భారతం వినిపిస్తున్నట్లు తెలుస్తుంది. ఇవి అన్ని కావు గ్రామాల్లో మీరు చర్చించుకుని పేర్లను త్వరలో సిద్ధం చేసి వివరాలు అందజేయాలని అ నాయకుడు సూచించినట్లు తెలిసింది. గ్రామాల్లోని గ్రూప్ టెంపుల్లో చైర్మన్ పదవి కొరకు తీవ్ర పోటీ నెలకొన్నట్లు సమాచారం. మహానంది దేవస్థానం పాలక మండలికి సంబంధించి చైర్మన్ మరియు మండల సభ్యుల పదవులపై తీవ్ర పోటీ నెలకొనడంతో పాటు వర్గాలుగా విడిపోయి పదవులు దక్కించుకోవడానికి పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఉగాది పర్వదిన అనంతరం గ్రూప్ టెంపుల్ లకు సంబంధించి పాలక మండళ్లు ఏర్పాటు అయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. మహానంది ఆలయానికి సంబంధించి చైర్మన్ మరియు సభ్యుల ఏర్పాటు ఆలస్యం అవుతుందా లేక చిన్న పెద్ద ఆలయాలు అని తేడా లేకుండా ఒకేసారి పాలక మండలి ఏర్పాటు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# ఎమ్మెల్యే, వైకుంఠం

### అంగరంగ వైభవంగా చెరుకూరి వివాహం

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండలంలోని ఏరూరు గ్రామం చెరుకూరి శ్రీనివాసులు కుమార్తె, గౌతమి వివాహానికి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి,





వైకుంఠం, ముఖ్య అతిథులుగా వెళ్లి ఆశీర్వదించారు. గురు వారం ఏరూరు చెరుకూరి శ్రీనివాసులు కుమార్తె వివాహ వేడుకలు గుంతకల్లు గాయత్రి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా రాజకీయ సంద డితో అతిరథ మహారతుల మధ్య నిర్వహించారు. వివాహ వేడుకలు అనంతపురం కర్నూలు జిల్లాల ప్రజా ప్రతినిధులు హాజరై ఆశీర్వదించారు. వివాహానికి ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి, ఆలూరు సీనియర్ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ, చెరుకూరి శ్రీనివాసులు కూతురు వివాహ వేడుక సంబరాలు కు తాను రావడం సంతోషంగా ఉందన్నారు. దీంతో అతని పక్ష రాజకీయ నాయకులు కలిసి ఒకరికొకరు కరచలనం చేసుకొని ముచ్చట్లు ముచ్చటించారు. ఎమ్మెల్యేని, వైకుంఠం ని, చెరుకూరి కుటుంబం ప్రత్యేక స్వాగతం పలికి, ఆహ్వానించారు. వివాహ కార్యక్రమంలో జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు ఏరూ రు మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు చౌదరి, మాజీ ఎంపీపీ లు కోనంకి మోహన్, భీమ లింగప్ప చౌదరి, దేవేంద్రప్ప,గుంతకల్లు మాజీ మార్కెట్ చైర్మన్ బందారు ఆనంద్, నీటి సంఘం అధ్యక్షులు దానప్ప,టిడిపి నాయకులు హరి, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, లోక్నాథ్, తో పాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజశేఖరం గెలుపు గోదావరి జిల్లాల

# అభివృద్ధికి మలుపు

...జుత్తుక సూర్య కుమారి

**పెదపూడి ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కాండ్రేగుల గ్రామంలో కాండ్రేగుల కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మద్దతుగా ఇంటింటా ప్రచారం



నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అనపర్తి నియోజక వర్గం తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి హాజరయ్యారు ఇంటింటికి తిరిగి అభ్యర్థులను ఓట్ల అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు కాండ్రేగుల గ్రామంలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి 1వ బ్యాలెట్ పైన అమూల్య మైన ఓటును వేసి అఖండ మెజారిటీ తో గెలిపిం చాలని పట్టభద్రుల ఒటర్లను కలిసి అభ్యర్థించటం జరిగింది. గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల యొక్క స్కాలర్షిప్ ఫీజులను విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా విడుదల చేసిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. అదేవిధంగా పీజీ చదువుకునే విద్యార్థులకు 12 వేల రూపాయల స్కాలర్షిప్ ప్రవేశపెట్టారని అన్నారు. అలాంటి ప్రభుత్వం తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం గెలిపించుకుంటే ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్న తగు పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖరంకి మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పేకేటి శివ, గుండు సత్యవతి, అనుసూరి సూర్య కుమారి, అయ్యప్ప స్వామి, పేపకాయల సురేష్, పేపకాయల కృష్ణ, వెంకట్రావు, బత్తుల చంద్రరావు, పంపన ప్రసాదరావు, వాసశెట్టి వెంకటేశ్వరరావు, కొండెపూడి సత్యనారాయణ,బిజెపి సీనియర్ నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు ముమ్మడి శివ, అడబాల చక్రధర్, పేకేటి మాధవరావు, శ్రీమహావిష్ణు, వడ్లమూరి దుర్గాప్రసాద్, పేపకాయల శివకుమార్, పేపకాయల చిన్న బాబు, మనోజ్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలతో బిసి నేత డా.సందే మాధవ రావు టీచర్ గా పునర్నియామకం

### ఫలించిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ కృషి

**గుంతకల్లు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** బీసీ నేత,సామాజిక సేవకులు డాక్టర్ సందే మాధవరావు ని ఉపాధ్యాయ వృత్తిలోకి పునర్నియామకం కొరకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభ్యర్థన మేరకు గత ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆనాటి ప్రభుత్వం తెచ్చిన 117 జీవో ను విద్యారంగంలో లోపాలు వ్యతిరేకిస్తూ స్వచ్ఛంధ పదవీ విరమణ చేసి, పోటీ చేసిన డాక్టర్ సందే మాధవరావు ని టీచర్ గా ప్రభుత్వ పునర్నియామకం చేసింది. ఇతని కోసం పలువురు ఎమ్మెల్యేలు, ఎం.పీలు,వివిధ శాఖ మంత్రులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నాయకత్వములో ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడు కి తెలియ జేయడం జరిగినది.ఇందుకోసం సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు అన్ని విధాలుగా పరిశీలించి, న్యాయ,ఆర్థిక నిపుణులు సలహాలు సూచనల మేరకు సర్వీసు నిబంధనలు ఆధారముగా ఆదేశాలు జారీ చేసారు.గతంలో డాక్టర్ మాధవ్ విద్యార్థి దశలో మరియు ఉపాధ్యాయుడిగా ఉంటూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి,పేద విద్యార్థులకు సహాయపడుతూ సమాజంలో ఎంతో గుర్తింపు పొంది,ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొంది ఉన్నారు.ఇతని యొక్క సేవలు విద్యా రంగములో ఎంతో అవసరం అని బావించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ముఖ్యమంత్రి కి తెలియజేశారు. ఇందు కోసం ప్రభుత్వము ప్రత్యేక ఆర్డర్ జిల్లా విద్యాశాఖ అధికారి కి జారీ చేయడం జరిగినది.ఇతని నియామకం పట్ల ప్రభుత్వానికి, బిసి సంఘాలు,విద్యార్థి, యువజన ఉపాధ్యాయ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు పభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డా.సందే మాధవ రావు ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి కి ధన్యవాదములు తెలియచేశారు.

# కుల గణన సర్వే చేపట్టాలి

### అఖిలపక్ష పార్టీల సమక్షంలో రౌండ్ టేబుల్ సమావేశం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జగదీష్

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి జగదీష్ పేర్కొన్నారు. గురువారంగుంతకల్ పట్టణం



నందు భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నందు అన్ని కులాల నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ పార్టీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ గుంతకల్ నియోజకవర్గం నాయకులు గోవిందు , వీరభద్ర స్వామి , మండల నాయకులు రాయల్ రాము , టౌన్ కమిటీ నాయకులు గోపీనాథ్ ,అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కులాల వారీగా వారి నిష్పత్తి ప్రకారం జనాభా నిష్పత్తిలో రాజకీయాలలోనూ ఉద్యోగాలలోను స్థానిక సంస్థలలోనూ అన్నింటిలోనూ జనాభా నిష్పత్తి ప్రకారం కులాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కులగనన రాష్ట్రంలో సర్వే చేపట్టాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశానికి మాదిగ దండోరా రాష్ట్ర కార్యదర్శి కేవిఎల్ స్వామిదాస్ మాదిగ ,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్రప్ప , వాల్మీకి సంఘం జిల్లా నాయకులు సూర్యనారాయణ ,ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి ఖలీల్ ప్లయింగ్ మాబు , నూర్ నిజాం , ఆలం నవాజ్ , మైనార్టీ సెల్ ఫిరోజ్ ఖాన్, ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సింలు , జయరాం మాదిగ ,మరియు సంచార జాతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు , కురవ సంఘం నాయకులు ఈశ్వరప్ప , లింగమూర్తి, బహుజన సమాజ్వాది పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బి శ్రీనివాస్ రాజు, యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం నాయకులు సోలమన్ రాజు , చిప్పగిరి సంఘం కాపరి పాస్టర్ రాజు, వీర సేవా సంఘం నాయకులు వివిధ కులాల వారు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి మాతకు పట్టు వస్త్రాలు

**కోడుమూరు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి తిరుణాల సందర్భంగా కోడుమూరు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మాజీ కూడా చైర్మన్ కోట్ల



హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కోడుమూరు ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఇద్దరు కలిసి కోడుమూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి మాతకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఎంపిటిసి లింగన్న ఇంటి దగ్గర్నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం దగ్గరికి చేరుకున్నారు ఆలయ నిర్వాహకులు, దైవాచార సంఘ సభ్యులు ఆలయ పుజార్లు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం కోట్ల హర్షవర్ధన్ రెడ్డికి,డాక్టర్ ఆదిమూలపు సతీష్ కి ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రఘునాథ్ రెడ్డి,కృష్ణాపురం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,మండల కన్వీనర్ రమేష్ నాయుడు,మాజి సొసైటీ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ మాదాలు,జిల్లా కార్యదర్శి శివ రాముడు,మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్,మల్లారెడ్డి,రవికుమార్ రెడ్డి, లింగమూర్తి,హనుమంతు, విష్ణు దాస్,రాజు, జగదీష్ బాబు, లింగన్న,మాసమ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో సస్యరక్షణ లో చర్యలు

# తప్పకుండా పాటించాలి

\- మండల వ్యవసాయ అధికారి

**సి.బెళగల్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండలములో రబీ సీజన్ లో చెరువు కింద సాగు చేసినటువంటి వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ గారు పరిశీలించారు. మండల





వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ సంవత్సరం రబీ సీజన్లో చెరువు కింద దాదాపు 190 ఎకరాలలో వరి పంటను రైతులు సాగు చేశారని తెలియజేశారు. రైతులు ప్రస్తుత పరిస్థితులలో వరి పంట పైన ఎటువంటి తెగుళ్లు, పురుగులు లేవు .సాధారణంగా రబీ సీజన్లో వరి పంట పై వచ్చే తెగుళ్ళకు నివారణ చర్యలు చేపట్టాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. సుడిదోమ నివారణకు ఒక లీటర్ నీటికి బ్యుఫోప్రోజిన్ 1.6 ఎం.ఎల్ లేదా అసిఫేట్ 1.5 గ్రాములు, అలాగే అగ్గి తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 0.6 గ్రాముల ట్రై సైక్లోజల్ పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. కాండం కుళ్ళు తెగులు నివారణకు ఒక లీటర్ నీటికి 2 ఎం.ఎల్ హెక్సాకొనోజోల్ లేదా ఒక ఎం.ఎల్ ప్రోపికొనోజోల్ ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.అయితే అవసరం వుంటే తప్ప అనవసరము పురుగుల మందులు మరియు ఎరువులు పిచికారి చేసుకోవాలని తెలిపారు.పిచికారి సమయంలో ముఖమునకు గుడ్డ కట్టుకోవాలి, ఎండ ఎక్కువ వున్న సమయము లో కాకుండా పొద్దున లేదా సాయంత్రము వేళల్లో మాత్రమే పురుగు మందుల పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది అసిఫ్ బాషా, వి ఏ ఏ, సి.బెళగల్, టి.వెంకటేశ్వర్లు మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# మానవతా సేవలు వెలకట్ట లేని సేవలు

: ఆర్యవైశ్య సంఘం

**దేవరపల్లి ఫిబ్రవరి13 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో ఇటీవల స్వర్గస్తులైన కీర్తిశేషులు సన్నిధి విశ్వనాధందేవరపల్లి మండల మానవత సభ్యులు బలుసు



సత్యనారాయణ, కొయ్యలమూడి సురేంద్ర నాథ్ చటర్జీ, గెడ రామచంద్రం, ఎలమటి భాస్కర రావు, మేడికొండ చక్రధర రావు, తదితరులు శ్రద్ధాంజలి ఘటించి నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు వెలకట్టలేనివి. మరియు మానవత సభ్యులు బలుసు సత్యనారాయణ తిరుమలలో రథసప్తమి ఒకరోజు బ్రహ్మోత్సవా వేడుకల్లో ఉండి కూడా ఫోన్ చేయగా బాడీ ఫ్రెజర్ ఏర్పాటు చేసి మృతి చెందిన సన్నిధి విశ్వనాథం కుమారుడు హరియానాలో ఛతిషఖడ్ బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్న కుమారుడికి కడసారి చూపు కల్పించారని మరియు శాంతి రథం (కైలాస రథం) ద్వారా కొవ్వూరు గోదావరి తీరాన్ని దహన సంస్కార కార్యక్రమాలకు ఏర్పాటు చేశారని అభినందించినారు మరియు ధన్యవాదాలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో తీగల ఫని కుమార్, తీగల సూర్యం, గ్రంధి నాని, కేదార్ శెట్టి సత్తిపండు, సుతాపల్లి వెంకటేశ్వరరావు, మర్యాదల కాశీ విశ్వనాథం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన తెలుగు తేజం వేమన్న సతీష్







**రైల్వే కోడూరు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం బి కమ్మపల్లి గ్రామంలోని వ్యవసాయ రైతు కుటుంబంలో జన్మించిన వేమన సతీష్ ఉద్యోగరీత్యా ప్రవాస ఆంధ్రుడిగా అమెరికాలో స్థిరపడి ఆంధ్రుల అన్న అని పిలవబడే వ్యక్తి ఆయన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారికి అత్యంత వీరాభిమాని అలాగే అమెరికాలో కూడా తానా లాంటి సంస్థలు కూడా మన తెలుగుతనం ఉట్టిపడేలా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన ఘనత ఇతనికే సొంతం తెలుగుదేశం పార్టీలో రైల్వే కోడూరు శాసనసభ స్థానంలోనూ రాజంపేట పార్లమెంట్ పరిధిలోను బలమైన కమ్మ సామాజిక వర్గం ఓటర్లతోపాటు అన్ని సామాజిక వర్గాలలో తనదైన వ్యవహార శైలి కనబరుస్తూ పార్టీ గెలుపుకు అహర్నిశలు కృషి చేసే తత్వం ఇతని సొంతం అంతే కాకుండా తెలుగుదేశం పార్టీ అగ్ర నేతలు అండదండలు మరోవైపు ప్రవాస ఆంధ్రుడిగా అమెరికా అధ్యక్షుల ఎంపికలోను కీలకపాత్ర



పోషించే ప్రవాస ఆంధ్రులు స్థాపించిన తాన ఎన్నికలలో గెలపొంది తానా ప్రెసిడెంట్ గా కీలకపాత్ర పోషించి అమెరికా ఎన్నికలలో మాజీ అధ్యక్షుడు బరక్ ఒబామా ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకతోను సత్సబంధాలు కలిగి సంవత్సరం పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించి డోనాల్డ్ ట్రంప్ గెలుపులో కీలక పాత్ర పోషించారు భారతీయ ప్రవాస ఆంధ్రుల సమస్యలను పరిష్కరిస్తూ తానా సంఘం ద్వారా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయంతో పాటు దేవాలయాల నిర్మాణం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఘనత తెలుగు తేజం వేమన సతీష్ సొంతం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తానా సతీష్ పుట్టినరోజు సందర్భంగా రాజంపేట పార్లమెంట్ వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీలతో కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

సూర్య



## నూతన ఎమ్మార్వో ను కలిసిన
# తెదేపా టౌన్ ప్రెసిడెంట్ పి.మస్తాన్



**దేవనకొండ ఫిబ్రవరి 14 సూర్య న్యూస్:** నూతన ఎమ్మార్వోను మండల తెదేపా ప్రెసిడెంట్ పి.మస్తాన్ గురువారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంవారు మాట్లాడుతూ మండలంలో సమస్యలు పరిష్కారానికి తమ సహాయ సహకారాలు అందించాలని స్థానిక టిడిపి నాయకులు నూతన ఎమ్మార్వో ప్రసాద్ రాజు ను కోరారు. సానుకూలంగా స్పందించిన నూతన ఎమ్మార్వో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో టైలర్ మోదీన్, అజీమ్, బంగిరంగన్న తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ కార్యదర్శి ల తో సమీక్షా సమావేశం


**హిందూపురం ఫిబ్రవరి 13సూర్య న్యూస్** స్థానిక పురం మున్సిపాలిటీ లోని 6 , 43 సచివాలయం లలో పనిచేస్తున్న వార్డ్ కార్యదర్శులతో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్



కుమార్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు .రమేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా శానిటేషన్ కి సంబంధించి పలు అంశాలపై చర్చించారు , అలాగే నీటి కొరత లేకుండా చూడాలని , డ్రైనేజ్ , రోడ్లకు సంబంధించిన సమగ్ర వివరాలు అందజేయాలని అమినిటీస్ సెక్రటరీ కి సూచించారు.వార్డ్ అడ్మిన్ సెక్రటరీ అందరినీ కో ఆర్డినేట్ చేసుకొని వార్డ్ లో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారం లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే మా దృష్టి కి తీసుకురండి , ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు . అలాగే అక్రమ కట్టడాలు లేకుండా జాగ్రత్త వహించాలని ప్లానింగ్ డిపార్ట్మెంట్ వాళ్లకు సూచించారు. బాల్య వివాహాలు , బాల కార్మికులు లేకుండా చూడాలని , ప్రభుత్వ పథకాలు అర్హులు అందరికీ అందేలా చూడాలని పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది , 6 వ వార్డ్ బూత్ కన్వీనర్లు అశ్వర్థ నారాయణ , షబ్బీర్,మరియు 6 వ వార్డ్ కి సంబంధించిన ఆర్పీ లుతదితరులు పాల్గొన్నారు.

# రైతు రిజిస్ట్రీ చేస్తున్న ఎంపీఈవో సోమేశ్వరి

**సి.బెళగల్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని డిజిలైజేషన్ చేయాలనే ఉద్దేశంతో రైతు గుర్తింపు సంఖ్య ప్రవేశ పెట్టబోతోంది అందులో



భాగంగానే సి.బెళగల్ మండలంలోని ఇనగండ్ల గ్రామ సచివాలయంలో రైతు రిజిస్ట్రీ సంఖ్యను నమోదు చేసుకొనుటకు గ్రామ ప్రజలు బార్లు తీరుతున్నారు. ఎంపీఈవో సోమేశ్వరి మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆదేశాల మేరకు ఈ రైతు రిజిస్ట్రీ చేస్తున్నామని, ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఎలా పని చేస్తుందంటే ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది.రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది.భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు అన్నదాత సుఖీభవ పంటల భీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,రాయితీ పై సూక్ష్మ పోషకాలు,సూక్ష్మసేద్యంపై రాయితీ,పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీరు కలుగుతుంది. సత్వర పరిహారంఅందుకొనుటకుఉపయోగపడుతుంది. నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది. గ్రామంలో గల రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి, రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో భూమి గల ప్రతి రైతుకు, మున్ముందు కౌలు రైతులకు, భూములేని వ్యవసాయ కూలీలు, ఇతర వ్యవసాయ ఆధారిత వృత్తులలో ఉన్న వారికి ఇది వర్తిస్తుంది.నమోదు విధానం ఎలాఉంటుందంటే, రైతులు వారి ఆధార్ నెంబర్ ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) తీసుకొని గ్రామంలో రైతు సేవ కేంద్రానికి రావాలని తెలిపారు.

# వల్లభనేని వంశీ అరెస్టుపై
# వైసీపీ నాయకులు నిరసన

**జగ్గయ్యపేట ఫిబ్రవరి13 సూర్య న్యూస్** హైదరాబాద్ లో అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని గురువారం ఉదయం విజయవాడ తరలిస్తుండగా జగ్గయ్యపేట వద్ద



చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద స్థానిక వైసీపీ నాయకులు కలిశారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ వంశీ అరెస్టును ఖండించారు.అక్రమంగా అరెస్టు చేశారని అన్నారువంశీని టార్గెట్ చేసిన కూటమి నేతలు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని,అక్రమ అరెస్టులు రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. అక్రమ అరెస్టులు వైసీపీ కార్యకర్తలను టార్గెట్ చేయడం కూటమి ప్రభుత్వం మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వట్టెం మనోహర్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, శివాజీ,నరసింహారావు,ఉప్పెల్లి పెంటయ్య, సంపత హుస్సేన్, రూపన పుల్లయ్య, బుల్లయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నీరు నిలిచిందో.. పంట చేజారు రైతు కన్నీరు

### చిన్నపాటి వర్షానికే మునిగిపోతున్న పంటచేలు

**ఆలమూరు ఫిబ్రవరి 13సూర్య న్యూస్ :** చిన్నపాటి వర్షానికే పంట పొలాల్లో నీరు నిలిచిపోయి పంట చేతికి వచ్చే సమయంలో చేజారి పోతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల కేంద్రమైన ఆలమూరు శివారు పెనికేరు,కలవచర్ల గ్రామాల మధ్య రైతులకు సాగునీరు అందించే కోటు (నీటి కాలువ)ఒకటి ఉందన్నారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షం నీరు అలాగే చొప్పెల్ల జాతీయ రహదారి చెంతన ఉన్న కెనాల్ కాలువ నుండి ప్రవహిస్తూ వచ్చే సాగునీరు ఈ కోటు ద్వారా కలవచర్ల గ్రామంలో గల పంట బోదులోకి చేరుకుంటుందన్నారు. ఈ ప్రాంతంలో పలు గ్రామాల నుండి చెత్తను తరలించి డంపింగ్ యార్డ్ మాదిరిగా ఏర్పాటు చేశారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా



పూర్తిస్థాయిలో పూడికలు తీయకపోవడం,రహదారుల నిర్మాణం, కాలువలను ఆక్రమించుకోవడం, తూరలు మూసుకుపోవడంతో వర్షాకాలంలో నీరు దిగువకు చేరడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. చిన్నపాటి వర్షానికే పంట పొలాల్లో మోకాలు లోతులో నీరు నిలిచిపోతుందని, దీంతో పంట కుళ్లిపోయి రైతులు భారీ నష్టాలను చవిచూడాల్సి వస్తుందన్నారు. చొప్పెల్ల, మూలస్థానం, జొన్నాడ, నర్సిపూడి, నవాబుపేట, పెనికేరు, కవచర్ల,ఆలమూరు గ్రామాలలో సుమారు 300 ఎకరాల్లో పంట పొలాలు నీట మునిగిపోతున్నాయని, సంబంధిత అధికారులు, నాయకులు ముందుకు వచ్చి ఆ కోటు సమీపంలో ఆక్రమణలు తొలగించి మూసివేసిన పంటబోదెను తిరిగి పూడికతీయించాలని రైతులు డిమాండ్ చేస్తు న్నారు. పంటపొలాల్లో నిలిచిన వర్షపునీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# చిప్పగిరి కార్యదర్శిగా ఎస్ ప్రమీల బాధ్యతలు

**రాయలసీమ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరి పంచాయతీ కార్యదర్శి గా ఎస్ ప్రమీల గురువారం బాధ్యతలను స్వీకరించింది. ఈ



సందర్భంగా కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ, పై అధికారులు తనపై నమ్మకంతో చిప్పగిరి కార్యదర్శిగా కేటాయించారని దీంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతతో విధులు నిర్వహించి అందుబాటులో ఉండి ప్రజలకు ప్రభుత్వ సేవలు చేస్తానన్నారు. పై అధికారుల సహకారంతో విధులు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ పింఛన్లు, గ్రామంలో త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, వివిధ అభివృద్ధి పనులపై తక్షణమే దృష్టిసాదిస్తున్నట్లు తెలిపారు. చిప్పగిరి సచివాలయ సిబ్బందిని కలుపుకుని అభివృద్ధి బాటలో పంచాయతీని ముందుకు తీసుకెళ్తామన్నారు. ప్రతి ఒక్కరూ తనకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటించి అందుబాటులో ఉంటూ, విధులు నిర్వహిస్తామన్నారు.

## ఎళ్ళార్తి గ్రామంలోని ఎస్సీ కాలనీకి
# కొత్త పైపు లైను ఏర్పాటు

**హొళగుంద ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఎస్సీ కాలనీలో ప్రజలు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ తెలిసి ఆ కాలనీలో ఎమ్మెల్యే



విరుపాక్షి ఆదేశాల మేరకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో తాగునీటి కోసం కొత్త కొళాయి పైపులైనును ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ చాముండేశ్వరి, పంచాయతీ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ చర్యలు చేపట్టినట్లు వారన్నారు. అంతేకాకుండా గ్రామంలో వాటర్ ట్యాంక్ లేకపోవటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే వాటర్ ట్యాంక్ నిర్మించి ప్రజలు పడుతున్న ఇబ్బందుని తీర్చాలని వారు కోరారు.

# ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఫిబ్రవరి 13సూర్య న్యూస్ :** ర్యాలీ శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయానికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుషురూపం వెనకాల స్త్రీ






రూపం కలిగిన జగన్మోహిని గోపాల కేశవ స్వామిని గురువారం భక్తులు దర్శించుకున్నారు. అలాగే అన్నదాన పథకానికి విరాళం అందజేశారు. గుంటూరు కు చెందిన మోదుగుల నాగభూషణ రెడ్డి విజయలక్ష్మి దంపతులు స్వామివారిని దర్శించుకుని 5,116 రూపాయలు అన్నదాన పథకానికి విరాళం అందజేశారు. హైదరాబాద్ కు చెందిన కాబ్రా వాస్తవ్యులు ఏలేశ్వరపు శివకుమార్ శర్మ మాధవి దంపతులు 10,116 రూపాయలు అన్నదాన పథకానికి విరాళం అందజేశారు. ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి శేష వస్త్రంతో సత్కరించి కేశవ స్వామి చిత్రపటం అందజేశారు.

# హెల్మెట్ భారం కాదు... భరోస

**రోడ్డు భద్రత ఒక నినాదం కాదు.ఒక జీవన విధానం**

**డ్రైవర్లతో ప్రతిజ్ఞ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**

**భద్రాచలం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మద్యం సేవించి వాహనాలు నడపొద్దు డ్రైవర్లు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.అతివేగం ఎంతో ప్రమాదకర అవగాహన సదస్సులో



డ్రైవర్లు,ఓనర్లలతో ప్రతిజ్ఞ చేయించారు. మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.. డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు.మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు.అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు.వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు. డ్రైవర్లు,ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## పురం పట్టణం 35,37వ వార్డ్ సమస్యలు
# పరిష్కారం చేస్తా....

**మునిసిపల్ చైర్మన్ రమేష్**

**హిందూపురం ఫిబ్రవరి 13సూర్య న్యూస్** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని 35 మరియు 36వ వార్డుల లో నెలకొన్న సమస్యలుగతం లో మున్సిపల్ చైర్మన్ దృష్టి కి తీసుకొని పోవడం




జరిగింది. అందకు స్పందించిన చైర్మన్ గురువారం ఉదయం డ్వాక్రా కాలనీ, వేంకటేశ్వర కాలనీ మరియు దండు రోడ్ నందు వార్డు పర్యటనలో భాగంగా రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేసిన మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ . ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏ.ఈ. శంకర్, కౌన్సిలర్ సతీష్ టిడిపి, నాయకులు హరీష్, నాగేంద్ర, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సత్ గారు సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15న
# సాదరణ సెలవుగా ప్రకటించాలి

### ప్రభుత్వానికి గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్ విజ్ఞప్తి

**మహబూబాబాద్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** గోర్ బంజారాల ఆరాధ్య దైవం అఖండ భారతీయ సాంఘిక సంస్కర్త సమానత్వం కోసం 365 రాజ్యాల రాజులతో కొట్లాడిన మహా యోధుడు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహా నాయకుడు, భవిష్యత్ కాల వాణి మహాజ్ఞాని, సుమారుగా 25 కోట్ల గోర్ బంజారాల, ఆరాధ్య దైవం సత్ గరు సేవాలాల్ మహారాజ్ 286వ జన్మదినం సందర్భంగా 150 కోట్ల భారతీయులకు శు





భాకాంక్షలు తెలుపుతూ, గత ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం, 119 నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, 33 జిల్లా కలెక్టర్ల చే ఈ ప్రభుత్వ సీఎం కి, విన్నవించుకుంటూనే ఉన్నాం, మార్పు కావాలని, మార్పు జరుగుతుందని, నమ్ముతున్నాము, ఈ ప్రభుత్వమైనా సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సాదరణ సెలవు దినంగా ప్రకటించాలి. ప్రకటించని ఎడల రాష్ట్రం మొత్తం తప్పనిసరిగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని, దీనికి బాధ్యులు రాష్ట్ర ప్రభుత్వమేనని హెచ్చరించారు. తెలంగాణలో 14 నుంచి 20 లక్షల జనాభా కలిగి ఉన్న రాష్ట్రానికి గోర్ బంజారాల ఆరాధ్య దైవం అయిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా తప్పనిసరిగా సాధన సెలవు ప్రకటించాలని, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్ కోరారు, వారితోపాటు గోర్ సేన నాయకులు, గుగులోత్ రమేష్ నాయక్, భూక్య బాబురావు నాయక్, అజ్మీర నవీన్ నాయక్, సాగర్ నాయక్, యువరాజ్ నాయక్, మోతిలాల్ నాయక్, రాజ్ కుమార్, నాయక్ శివకుమార్, జాదవ్, తదితర కార్యకర్తలు కోరారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### విశ్రాంత ఉద్యోగులతో ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఆలపాటి ఆత్మీయ సమావేశం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి13 సూర్య న్యూస్** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ధరణికోట వారి పెన్షనర్స్ భవనంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ గురువారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్సీ అశోక్ బాబు,పిల్లి మాణిక్యరావు,దొంతు చిన్నలతో కలిసి కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.విశ్రాంత ఉద్యోగుల మద్దతు కోరారు.జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ నెలవారీ జీతాలు,పెన్షన్స్ కోసం ఎదురుచూసే పరిస్థితుల నుంచి, ప్రతి నెల వెంటనే ఒకటి, రెండు తారీకుల్లోనే పెన్షన్, పడుతున్న విషయాన్నిగమనించాలని తెలియజేశారు.ముందు ముందు మీ బాగోగులు, చూసుకునే మన ఈ ప్రభుత్వాన్ని గుర్తించి,ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోలి ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ధరణికోట వెంకటరమణ, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళిపాళ్ల లక్ష్మణరావు,జగ్గయ్యపేట యూనిట్ ప్రెసిడెంట్ దారా వినోద్ బాబు, సెక్రటరీ చింతల తిరుపతయ్య, వైస్ ప్రెసిడెంట్స్ పూర్ణ, మరియదాసు, సత్యనారాయణ, జీవరత్నం, వినయ వాణి మరియు తదితర సభ్యులందరూ పాల్గొన్నారు.




### పేదవాడి సోంతింటి కళ నేరవేర్చిన

# ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది

**మంత్రాలయం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** పేదవాడి సోంతింటి కళ నేరవేర్చిన ఘనత మాజీ సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని మంత్రాలయం నియోజకవర్గ





వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మిగనూరు రహదారి లో ఉన్న జగనన్న కాలనీలో వెం కటేశ్వరమ్మ, హోనుమప్ప కు గత ప్రభుత్వం లో స్థలం కేటాయించగా ఇళ్లు కూడా మంజూరు అయింది. నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. అదే విధంగా వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , మాజీ ఎంపీపీ జి. రాజేశ్వరి , మండల నాయకులు కాంత రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, జిమ్మి, మల్లి, వీరేష్ లు హాజరయ్యారు. హాజరైన పలువురికి హోనుమప్ప దంపతులు పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. సాయంత్రం శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి ముఖ్య అతిథిగా హాజరై హోనుమప్ప దంపతులను ఆశీర్వాదించారు.

### రోడ్డు భద్రతా నియమాలను...

# అందరూ పాటించాలి:ఎంవీఐ రాజు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి13 సూర్య న్యూస్** మండలంలోని ముక్త్యాల గ్రామంలో ఉన్న కెసిపి సిమెంట్ కర్మాగారంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు గురువారం రోడ్డుభద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి డ్రైవర్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాహనాల ట్రాఫిక్ రూల్స్ ని తప్పక పాటించాలని అన్నారు.లారీలకు,ట్రక్కులు,ట్యాంకర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని కాగితాలు ఫోర్స్ లో ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్,పొలీషన్,ఫిట్నెస్ ని సైతం ఫోర్స్ లో ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,.అతివేగంగా వాహనాలు నడపవద్దని,పరిమితికి మించి సరుకులను లోడింగ్ చేయవద్దని సూచించారు.మైనర్లకు నడపడానికి వాహనాల ఇవ్వడం చట్ట రీత్యా నేరమని అన్నారు.కుటుంబ భాద్యతలలో భాగంగా సురక్షిత ప్రయాణం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతాను పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం,శరత్ చంద్ర,కెసిపి సిమెంట్ మైన్స్ జర్నల్ మేనేజర్ బి అనిల్ కుమార్, హ్యూమన్ రీసోర్సెస్(హెచ్ఆర్ యస్) యన్ నవీంద్ర కుమార్,హెచ్ఒడి సేఫ్టీ జి బాలకృష్ణ,హెచ్ఒడి (ట్రాన్స్ పోర్ట్) యన్ కృష్ణారెడ్డి, డిప్యూటీ మేనేజర్ (ట్రాన్స్ పోర్ట్) యు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






### నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**గుంతకల్లు ఫిబ్రవరి 13సూర్య న్యూస్** మండల పరిధిలో ని పులుగుట్టపల్లి తాండ గ్రామంలో నారాయణ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మొదటి యానివర్సరీ రోజు సందర్భంగా ఉచిత వైద్య శిబిరం అంగరంగ వైభవంగా జరిగినది.ఈ వైద్య శిబిరంలో మోకాలు నొప్పులు, జ్వరం ,ఆయాసం అన్ని రకాల ఆరోగ్య సేవలు పెద్దల నుంచి చిన్న పిల్లల వరకు అందరికీ చూడడం జరిగింది. ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 60 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ గోవిందు నాయక్ ,ట్రస్ట్ చైర్మన్ నారాయణ నాయక్, హానేబుల్ ప్రెసిడెంట్ చలపతి, లక్ష్మి, దాసరి శ్రీనివాసులు ట్రస్ట్ అధికారులు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా విగ్రహా ప్రతిష్ట

**విడవలూరు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** విడవలూరు మండలం దంపూరు మిక్సడ్ కాలనీ నందు కళ్యాణ సీతారామ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులచే స్వామి అమ్మవార్లకు అభిషేకాలు, హెూమాలు లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు అయ్యారు ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక భక్తులు మీడియాతో మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి మా గ్రామంలో ఎలాంటి గుడి లేదని గ్రామస్తులు అందరూ కలిసి కొందరు దాతలు దాతృత్వంతో స్థలాన్ని కేటాయించి స్వామివారి కి తాటి ఆకులతో చిన్న గుడిని ఏర్పాటు చేయడం జరిగిందని అది కొన్ని కారణాలవల్ల దగ్ధం అవడంతో నేడు గ్రామస్తులు అందరూ కలిసి స్వామి వారి గుడిని అంచలంచెలుగా పూర్తిచేసుకుని నేడు విగ్రహ ప్రతిష్ట చేయడం జరుగుతుందని అన్నారు, ఇంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు ధన్యవాదాలు తెలిపారు.







# ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగాలి


### తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య

**కౌతాళం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల పరిధిలోని హాల్వి,ఏరిగేరి మరియు బాధినేహాళు గ్రామల నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు గత కొన్నిసంవత్సరాలుగా పరీక్ష పేపార్ పత్రాలను పరిశీలించి తగిన ముఖ్యమైన ప్రశ్నలను స్వీకరించి వాటికి అనుగుణంగా ప్రశ్న సమాధాలను ఉండే విధంగా విద్యార్థులకు అనుగుణంగా, సులభంగా అర్థమయ్యే రీతిలో బుక్స్ లను ప్రింట్ చేయించి పంపిణీ చెయ్యడం జరిగినది. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న విద్య నైపుణ్యం అభివృద్ధికి తగిన విధంగా ఫలితం ఇవ్వాలని,విద్యార్థులకు సూచించారు.కావున ఈసారి ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన మార్కులతో పాస్ అయ్యి,మీ గ్రామలకు,మీ పాఠశాలకు , మీ ఉపాధ్యాయులకు మరియు మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమములో తెలుగు యువత వెంకటపతి రాజు,టి.బి. పి చైర్మన్ టిప్పు సుల్తాన్, పాఠశాల చైర్మన్ లింగేశ్ మరియు ఉపాధ్యాయులు, కూటమి పార్టీ నాయకులు డా"రాజనందన్,రమేష్, నరసప్ప సార్,గొట్టయ్య,నబీ, నాగరాజు,శ్రీరామ్, కకం రామాంజినేయులు, జనసేన రామాంజినేయులు మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## క్రైస్తవ మతం లోకి మారిన వారి ఎస్సీ సర్టిఫికెట్లను రద్దు చేయాలి

**దేవనకొండ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** పట్టణంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న కొంత మంది క్రైస్తవ మతంలో మారినా కూడా ఎస్సీ సర్టిఫికెట్లు కొనసాగుతున్నయని వాటిని వెంటనే రద్దు చేయాలని వీరభద్ర, ముత్యాల రాముడు, రాజు, పరశురాముడు, తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సమాజం యొక్క సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ సమీకరణాలు, సమానత్వాన్ని స్థాపించడానికి కొన్ని చట్టాలు మరియు విధానాలు రూపొందించబడ్డాయి. అందులో భాగంగా, ఎస్సీ సమాజిక రీత్యా, ఆర్థికంగా వెనుకబడ్డ వర్గం సర్టిఫికెట్లను ప్రత్యేక హక్కులు పొందడానికి పునరాలోచించబడ్డాయి. కొందరు వ్యక్తులు తమ మతం మారి క్రైస్తవులు గా మారినతరుత కూడా వారు ఎస్సీ వర్గానికి చెందినట్లు సర్టిఫికెట్లు పొందుతున్నారు. వీటిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.




### కాకినాడ ఐడిఎ ఆధ్యర్యంలో"

# జాతీయ మహిళా దినోత్సవ" వేడుకలు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 13సూర్య న్యూస్** స్థానిక తల్లి పిల్లల ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రముఖ స్త్రీల వైద్య ఆరోగ్య నిపుణులుడా. సరస్వతి చే మహిళలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 63 మంది మహిళల కు ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణి చేసారు.డా సరస్వతి మాట్లాడుతూ" మహిళలు వారి కుటుంబ సభ్యుల సంరక్షణ లో పడి వారి వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించక పోవడం వలన చాలా రకాల ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారని, అందులో ముఖ్యంగా రక్తహీనత అని అన్నారు. మహిళలు తాము తీసుకునే ఆహారం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న, భారతదేశం ప్రఖ్యాత కవియత్రి మరియు రాజకీయ మేధావి అయిన సరోజిని నాయుడు జన్మదినోత్సవాన్ని జాతీయ మహిళా దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ సంవత్సరం ఆమె 146వ జయంతి అని సరోజని నాయుడు స్ఫూర్తిదాయకమైన కవిత్వం చేత ఆమె భారతదేశపు నైటింగేల్గా ప్రసిద్ధి చెందారని ఫిబ్రవరి 13, 1879న హైదరాబాద్లో జన్మించిన ఆమె భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారనిబలమైన నాయకత్వ లక్షణాలు మరియు వాగ్ధాటికి చిహ్నంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమం లో డా. చక్రపాణి,డా శ్రీవల్లి ,డా. యేరూష, డా. సిరాజ్, జగదీష్ మహిళలు పాల్గొన్నారు.





# కానాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల టౌన్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు కానాలకు సంబంధించిన ప్రజలు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని కలవడానికి వచ్చిన వెంటనే వారి విషయం తెలుసుకున్న మంత్రి ఫరూక్ వెంటనే వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారి ఇళ్ల స్థలాలు సమస్య చెప్పగా విని ఎవరైతే నిజమైన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారో వారికి తప్పకుండా స్థలాన్ని కేటాయించి ఇల్లు కూడా నిర్మిస్తానని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు . సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వస్తున్నాయని వాటిని నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు.కానాల ప్రజలకు హామీ ఇవ్వడంతో హర్షద్వానాలతో మంత్రి ఫరూక్ కి కానాల ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



### పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి...

# నిరంతర పర్యవేక్షణ అవసరం

**బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గ్రీన్ స్పాట్ ప్రాంతాలుగా తీర్చిదిద్దండి...పారిశుధ్య నిర్వహణపై అధికారులు దృష్టి సారించాలి**

**మండల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించండి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**







**కృష్ణా బ్యూరో/మచిలీపట్నం ఫిబ్రవరి 13సూర్య న్యూస్ :** పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ఉయ్యూరు మండలంలోని కాటూరు, కడవకకొల్లు,కలవపాముల,గండిగుంట గ్రామాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియ ను గురువారం ఉదయం 6 గంటలకే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడి పొడి చెత్త సేకరణ పనితీరును స్వయంగా పరిశీలించారు. డోర్ టు డోర్ తడి పొడి చెత్త సేకరణ సరిగ్గా జరగకపోవడం పట్ల కలవపాముల పంచాయతీ సెక్రెటరీ సాయిబాబా పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని గ్రామ, పట్టణ మున్సిపాలిటీలు,నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రత్యేక కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణతో నిత్యం చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్లను గుర్తించి పరిశుభ్రమైనప్రాంతాలుగాతీర్చిదిద్దుతున్నామన్నారు. శానిటేషన్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు సైడ్ కాలువలను, చెత్తకుప్పలను శుభ్రం చేయాలన్నారు. పంచాయతీలలో శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించకపోతే ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని అన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయడం నిర్వహించాలన్నారు. తడి పొడి చెత్త నిర్వహణ సక్రమంగా జరగాలి కలెక్టర్ డీకేబాలాజీ తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై శానిటేషన్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భూమిలోకి సులువుగా ఇంకిపోయే కాయగూరలు, ఆకుకూరల వ్యర్థాలు, కుళ్ళిన పండ్లు, రాత్రి మిగిలిన అన్నం తడి చెత్తగాను, పర్యావరణాకి హాని కలిగించేప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, బ్లేడ్లు, గాజు ఉత్పత్తులు, రబ్బరు, మెటల్, ఫుడ్ ప్యాకేజింగ్ మెటీరియల్, కాటన్ బ్యాండేజ్ లు, శానిటరీ వ్యర్థాలను పొడి చెత్త గాను గుర్తించి విడివిడిగా తడి పొడి డస్ట్ బిన్ లో వేసే విధంగా ప్రజలకు పారిశుద్ధ్య కార్మికులు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు స్థానికంగా ఉండే (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రానికి తరలించి కంపోస్ట్ ఎరువుగా మార్చడం వల్ల పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు బాధ్యత తీసుకోండి పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణకు నియమించిన మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ తో సమావేశాలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల పరిధిలో శానిటేషన్ ప్రక్రియను ఉదయాన్నే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలలో కలెక్టర్ తో పాటు ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జీఎస్ వి శేషగిరిరావు, తహసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

సూర్య



## భార్యను చంపిన భర్తకు...
# యావజ్జీవ కారాగార జైలు శిక్ష

**రూ.1,500/- లు జరిమాన**


**ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు తీర్పు...ఎస్సై. నిరంజన్ రెడ్డి వెల్లడి**

**పెద్దకడబూర్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండల పరిధిలోని గంగులపాడు గ్రామానికి చెందిన కురువ నాగేశ్ హత్యకు గురి కాబడిన మహిళ కురువ జయలక్ష్మీ, వయస్సు36 సం,,లు, %ఔ/శీ% కురువ నాగేశ్, గంగులపాడు గ్రామం , పెద్దకడుబూరు



మండలము.ఇద్దరు భార్యభర్తలు కురువ నాగేశ్ మద్యం త్రాగివచ్చి, తరుచూ భార్య కురువ జయలక్ష్మీని కొడుతూ ఉండేవాడు. కురువ జయలక్ష్మీ గంగులపాడు గ్రామములో క్రొత్త ఇల్లు కట్టుకుంటూ ఉండగా, ముద్దాయి నాగేశ్ ఇంటి పని చేయకుండా, మద్యానికి బానిసై త్రాగి వచ్చి20.02.2024 వ తేదీన కురువ జయలక్ష్మీ, తన భర్త నాగేశ్ ను ఇంటి పని చెయ్యమని చెప్పినందున, నాగేశ్ కోపగించుకుని, ఇంట్లో రాత్రి అందరూ నిద్రపోయిన తరువాత, నాగేశ్ గొడ్డలితో తన భార్య కురువ జయలక్ష్మీని నరికి హత్య చేశాడు .సదరు ఘటనకు సంబంధించి కురువ జయలక్ష్మీ తండ్రి అయిన కురువ యల్లప్ప ఫిర్యాదు మేరకు %జతీ.చీశీ. 27/2024 ఖ/వఔ 498 (ఖ), 302 ళూజ% క్రింద, ఎ.ఎస్.ఐ శివరాములు కేసు నమోదు చేయగా, అప్పటి కోసిగి సీఐ జి.ప్రసాద్ దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు.ఎస్ఐ. పి.నిరంజన్ రెడ్డి కేసుకు సంబంధించిన సాక్షులను క్రమం తప్పకుండా వాయిదాలకు కోర్టులో హాజరు అయ్యేలా చూసి, ముద్దాయికి శిక్ష పడేలా చేశారు.అన్ని కోణాల్లో విచారించిన ఆదోని రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి వారు, ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.1500/- లు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేందుకు కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను,కర్నూలు జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ పర్యవేక్షణలో పెద్దకడుబూరు పోలీసులు ముద్దాయికి కఠిన శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టారు. పెద్దకడుబూరు పోలీసులను, కోర్టుమానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# బీసీ కార్పొరేషన్ గడువు పెంపు




**సి.బెళగల్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టా త్మకంగా తీసుకున్న బీసీ కార్పొరేషన్ రుణాలు అప్లై చేసుకొనుటకు ఈనెల 12వ తారీకు వరకే చివరి తేదీ అని తెలిసిన విషయమే.తాజాగా బీసీ కార్పొరేషన్ రుణాల కోసం అప్లై చేసుకొనుటకు గడువు తేదీని ఈనెల 15 వరకు పెంచినట్లు ఓబిఓఎంఎంఎస్ సైట్లో కనిపిస్తుండడం విశేషం. కావున బీసీ కార్పొరేషన్ రుణాల కొరకు అప్లై చేసుకునేవారు గడువు తేదీ పెంచిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## ఖాబరస్థాన్ లో రాజకీయాలు మాట్లాడడం
# వైసీపీ నాయకులకే చెల్లింది

**ఖాబరస్థాన్ లో జరిగిన ఏర్పాట్లను పరిశీలించిన టీడీపి మైనార్టీ నాయకులు**

**ఎమ్మిగనూరు టౌన్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** చాలా పవిత్రమైన ఖాబరస్థాన్ లో వైసీపీ నాయకులు వచ్చి రాజకీయాలు మాట్లాడడం వారికే చెల్లిందని ఇది మంచి పద్ధతి కాదని,



మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి నుంచి ఆనవాయితీగా షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఖాబరస్థాన్ కు వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు కార్యక్రమాలు జరుగుతున్నాయని టీడీపి మైనార్టీ నాయకులు హుసేన్ సాహెబ్, హాజీ బడేసా, సాబీర్, తురేగల్ నజీర్ ఆహ్మద్ గుల్లా సలాం, దాదా సాహెబ్, టీడీపి మైనార్టీ కౌన్సిలర్లు ఇషాక్, వహిద్, అమాన్ లు పేర్కొన్నారు. గురువారం షబ్-ఎ-బరాత్ సందర్భంగా ఖాబరస్థాన్ లో ఏర్పాట్లును టీడీపి మైనార్టీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో పాటు, తాగునీటి, పరిశు భ్రత ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు ఖాబరస్థాన్ లో రాజకీయం గురించి మాట్లాడడం హాస్యస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి చేయడం బీవీ కుటుంబానికే సాధ్యం, వైసీపీ హయాంలో ఖాబరస్థాన్ ను ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఖాబరస్థాన్ ఎదురుగా డ్రైనేజీ కాల్వ కోసం గత వైసీపీ ప్రభుత్వం గుంత తవ్వారు దాన్ని పూడ్చలేక ఇలాగే వదిలేశారు. ఆ పని కూడా మేమే పూర్తి చేశామన్నారు. అప్పట్లోనే మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి గారు మైనార్టీ ఖాబరస్థాన్ కు కాంపౌండ్ వాల్ కట్టారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి 8 నెలలోపే ఎంబీ చర్చి నుంచి ఖాబరస్థాన్ వరకు రోడ్డు వేయడం జరిగిందని దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందే వెళ్లడానికి జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ఎమ్మిగనూరు టిడిపి మైనార్టీ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు ఇలాంటి రాజకీయాలు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు సలీమ్, జహంగీర్ బాషా, ఫరీద్, నాగూర్ బాషా, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు
# నమోదు చేయాలి

**భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ**

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండల పరిధిలో ని బాచేపల్లి గ్రామానికి చెందిన దళితులపై మహిళలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసులు



నమోదు చేయాలని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా దళితులపై మహిళలపై దాడులు జరుగుతున్న నిందితులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే దాడులకు తెగబడుతున్నారని ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# వైభవంగా లక్ష్మీనారాయణ వృక్ష కళ్యాణం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెళ్లి**

**పినపాక ఫిబ్రవరి 13 సూర్య న్యూస్.** సింగరేణి ప్రగతి, కె.సి హెచ్.పి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల రక్షణ ,లోక కళ్యాణ సంక్షేమం కోసం గురువారం ఉదయం కె. సి హెచ్. పి అమ్మవారి ఆలయంలో లక్ష్మి నారాయణ వృక్ష కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు,అధికారులు, కార్మికులు అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేళ తాళాలు, బాజబజంత్రీలు వేద పండితులు బ్రాహ్మణ మంత్రోచ్చారణ నామాలతో కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం కు వచ్చిన భక్తులు స్వామివారిని తిలకించి పులకించారు.ఈ కళ్యాణ మహో త్సవ కార్యక్రమానికి ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి. వేంకటేశ్వర్లు హాజరై ప్రత్యేక పూజలు



నిర్వహించారు.ప్రమాద రహిత ఏరియా గా మణుగూరు నిలవాలని, నిర్దేశించిన లక్ష్యాలు గడువు కంటే ముందే సాధించాలని స్వామివారిని కోరారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటి



సభ్యులు నాగరాజు, శివ, అఖిల్, యస్ రామారావు, నిమ్మటూరు,వర్మ, జి శ్రీనివాస్, సత్రు, బాలాజీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించనున్న...
# క్యాన్సర్ ఆస్పత్రి ఆంకాలజీ విభాగం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** కాకినాడలో నూతనంగా నిర్మించనున్న క్యాన్సర్ ఆసుపత్రి ఆంకాలజీ విభాగం ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గురువారం జిల్లా



కలెక్టర్ షణ్మోహన్ పరిశీలిం చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణం పక్కన ఉన్న మున్సిపల్ అతిథి గృహం స్థలాన్ని జిల్లా కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఏపీఎంఎస్ఐడిసి ఇతర ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాకినాడ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో (జీపీటీ) నిర్మించిన 500 పడకల నూతన సమీకృత ఆయుర్వేద ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆయుష్ వైద్య అధికారులు, ఏపీఎంఎస్ఐడిసి, జీపీటీ కళాశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. చివరి దశకు చేరుకున్న సమీకృత ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ఆసుపత్రికి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన స్థలం, క్యాన్సర్ ఆసుపత్రికి అనువైన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మ్యాప్ ల ద్వారా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్ర, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు, డీఈ ఎన్ఎస్. చక్రవర్తి, ఆయుష్ వైద్య అధికారులు డా. మహమ్మద్ షాజన్ అలీ, కె.శ్రీనివాసు, జీపీటీ ఇన్చార్జి మున్సిపల్ డా. సంజయ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పన్నులు కట్టమని అధికారులు వేధింపులు
# పనులు లేక ప్రజలు ఇక్కట్లు

**కాకినాడ /పిఠాపురం బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** గ్రామాలలో పట్టణలలో తెల్లవారితే ఒక్కటే మాట కుళ్ళాయిపన్ను చెల్లించండి ఇంటి పన్ను చెల్లించండి




కరెంటుబిల్లులు చెల్లించండని అది ఒక నెలబిల్ల రెండునెలలా బిల్లులా నెలల బిల్లులు వేలకువేలు రూపాయలు ఇంతంత బిల్లు పోగయ్యేదాకా ఏంచేస్తున్నారు. అధికారులకు కాళీలేకా ప్రజలు దగ్గర ఉంటే వడ్డీ పెరుగుతుందనా అసలే పనులేవు వేలకువేలు బిల్లులు ఉన్నపళంగా కట్టాలంటే పట్టణ ప్రజలకు ఇసుక పాలసి విధానం బాగా పోవడంతో సామాన్య ప్రజానికానికి పనులు కరువై గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులు వరినాట్లు పనులు చేసేస్తున్నారు. యంత్రాంగాలతో వరికోత, కుప్పనూర్పు అన్ని యంత్రాంగాలు చేయడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేక అల్లాడుతున్నారు. చదువు కొనిన యువకులు ఉద్యోగ కల్పన లేకపోవడంతో వీరికి కూడా ఉపాధి కరువైయింది కొన్ని ప్రాంతాల్లో కుటుంబాలు గడవలేని పరిస్థితి నెలకొంది ఇలాంటి తరుణంలో ఇంటి పన్ను , కుళాయి పన్ను, కరెంటు బిల్లు, అని తెల్లవారే సరికి అధికారులు ఇంటిముందు కూర్చుని కడతారా తాళం వేయమంటారా అని బెదిరింపు చర్యలు చేబడుతుంటే సామాన్యప్రజానికం ఎలా కడతారు కాబట్టి ప్రభుత్వం,అధికారులు ఆలోచన చేసి రాయితీ విధానం కల్పించి కొద్ది కొద్దిగా రికావరి చేయాలని సిపిఐ పార్టీ తరుపున కోరుతున్నాం అని సిపిఐ పిఠాపురం కార్యదర్శి సాకా రామకృష్ణ పేర్కొన్నారు.

## వాటర్ షేడ్ అవగాహన యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న
# మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి

**లింగాల ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండలంలోని పెద్దకూడాల గ్రామంలోని సచివాలయంలో గురువారం నిర్వహించిన వాటర్ షేడ్ అవగాహన యాత్ర కార్యక్రమంలో






తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు లింగాల మండలం ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవి రెడ్డి సంజీవరెడ్డి మాట్లాడుతూ నీటి సంరక్షణతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు నీటిని పొదుపుగా వినియోగించు కోవడం, నీటి వనరులను కాపాడుకోవటం మన అందరి బాధ్యత అని చెప్పారు వాటర్ షెడ్లో నిధులు విరివిగా ఉన్నాయని, పనులను వేగవంతంగా చేపడితే బిల్లులు అప్పటికప్పుడు మంజూరు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు వాటర్ షెడ్ పనులు ఎంతగానో ఉపయోగపడ తాయని అందువల్ల రైతులు ముందుకు వచ్చి అధికారులతో సమన్వయం చేసుకుని నిధులను వినియో గించుకోవాలన్నారు. అనంతరం క్విజ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లింగాల మండల ఎంపీడీవో, శ్రీనివాసు రెడ్డి, ఉపాధిహామీ ఏపీవో గంగరాజు, తెదేపా రైతు విభాగ జిల్లా కార్యదర్శి పెద్దమల్లు రాఘవరెడ్డి, టిడిపి నాయకులు పెద్దమల్లు అంకిరెడ్డి, బాబు రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, మరి కొంతమంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## హెచ్.పి పే యాప్ ను ప్రజలు
# సద్వినియోగం చేసుకోండి

**దేవనకొండ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో టర్నింగ్ క్రాస్ దగ్గర ఉన్న హెచ్. పి పెట్రోల్ బంకు నందు ఆఫర్ నడుస్తుందని పవన్ ప్యూర్ పెట్రోలియం డీలర్




చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పెట్రోల్ బంకులో పెట్రోల్, డీజిల్ ప్రతి వంద రూపాయలకి 3% క్యాష్ బ్యాక్ నడుస్తుందని ప్లే స్టోర్ లోకి వెళ్లి హెచ్. పి పే యాప్ ను ప్రత్యేకంగా యాప్ డౌన్లోడ్ చేసుకుని క్యూఆర్ కోడ్ కి స్కాన్ చేస్తే రివార్డులు పాయింట్స్ వస్తాయని వారు పేర్కొన్నారు. వివరాలకు మా పెట్రోల్ బంకు సిబ్బందిని సంప్రదిస్తే వారు పూర్తి సమాచారం ఇస్తారని పేర్కొన్నారు.ఈ ఆఫర్ ఫిబ్రవరి 1 నుంచి మార్చి 31 వరకు ఉంటుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో అవకాశం కల్పించండి

**ముప్పైనలబై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నాం..జీవితకాలమంతా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాం**

**పినపాక ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** తాతలు ముత్తాతలు కాంగ్రెస్ పార్టీలో గత కొన్ని ఏళ్లుగా ప్రజలకు సేవలు అందించారు. వారు ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు, అదేవిధంగా పార్టీ నాయకులు గా ఉండి చివరికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గనే మరణించారని రామానుజవరం గ్రామపంచాయతీ కొండయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సర్వేశ్వరరావు తన దీనగాధను వివరించారు. అధికారికంగా 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఈ చిన్న పదవిని కూడా ఉంది అవకాశం రాలేదు, అయినా కూడా పూర్వం తాతలు ముత్తాతలు కాలం నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని వారి అడుగుజాడలలో ప్రయాణిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే సీనియర్ కార్యకర్తగా పార్టీ ఆదేశాల సారం ప్రజలకు సేవ చేస్తున్నానని పేర్కొన్నారు.చిన్న తనం నుండే కాంగ్రెస్ పార్టీ అంటే చాలా ఇష్టం, అందుకే తన కళ్ళ ముందు ఎన్ని పార్టీలు వస్తూపోతూ ఉన్న పార్టీ మారకుండా ఒకటే పార్టీలో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చిన ఆ అధికార పార్టీలో ఉంటూ హై కమాండ్ సూచనలు మేరకు ప్రజలకు సేవ చేస్తూ ఉన్నానని తెలిపారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆవుల సర్వేశ్వరరావు ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి, వ్యవసాయం వృత్తిని స్వీకరించి అదే జీవనాధారంగా రైతు పనులు చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నానని తెలిపారు. ఇంట్లో సమయం తక్కువ కేటాయించిన, పార్టీకి ఎక్కువ సమయం కేటాయించి ప్రజల మధ్యనే ఉంటూ నిరంతరం చురుకైన కార్యకర్తగా సేవలందించాలని, అందిస్తున్నానని తెలిపారు. కాపు సామాజిక వర్గంలో పుట్టిన తను కులాల కతీతంగా ప్రతి ఒక్కరికి







సుపరిచితుడుగా ఉంటున్నానని తెలిపారు. విద్యార్థి దశలో కాంగ్రెస్ పార్టీలోమణుగూరు మండల యన్.యస్.యు.ఐ. అధ్యక్షులుగా వరకు 1979, 83,మండల కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా 1983,85 వరకు మండల కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీగా 1985,94, జనరల్ సెక్రటరీ 1994, 2006, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా 2006,09 వరకు, అదేవిధంగా బుర్గంపహాడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్2006,08 గా పదవులను నిర్వహించానని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ చిన్నచితక పదవులను అలంకరించి పార్టీకి సేవలు అందించిన సీనియర్ నాయకులు ఆవుల సర్వేశ్వరరావుకు స్థానిక ఎన్నికల్లో, జిల్లా కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే ఆశీస్సులతో అవకాశం కల్పించాలని కొండయ్య గూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇదే కోవకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుండ బద్దలు కొట్టే విధంగా అనర్గళంగా మాట్లాడే తత్వం ఉన్న కరుడుగట్టిన కాంగ్రెస్ వాది సమితి సింగారం గ్రామపంచాయతీకి చెందిన కుర్రి చలపతిరావు కూడా, మధ్యతరగతి కుటుంబంలో జన్మించి తనకు ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ లోనే చురుకైన కార్యకర్తగా పేరు సంపాదించి హై కమాండ్ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో జెండాలు పట్టుకొని భుజాన పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ నినాదాలు చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిలో ప్రముఖ పాత్ర పోషించాడు.చివరికి తన జీవితము పార్టీ కే అంకితమని కంటాపదంగా చెప్తున్నాడు కురి. చలపతిరావు. కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఎదురుగా నిలబడి తమ జీవిత గాధను చెప్పుకోలేక పత్రికల ద్వారా పేర్కొంటున్నారు. చురకైన కార్యకర్తలు ఐదు పదులు దాటిన వయసులో కూడా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటామని తెలియజేస్తున్న ఆవుల సర్వేశ్వరరావు, కురిచలపతిరావు కార్యకర్తలకు భవిష్యత్తులో జరగనున్న స్థానిక ఎన్నికలలో అవకాశం కల్పించాలని, కల్పించే విధంగా కృషి చేస్తారని మండల, జిల్లా పార్టీ నాయకులకు, స్థానిక శాసనసభ్యులకు గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పోతిరెడ్డి సుబ్బారెడ్డి అకస్మిక మృతి పట్ల

# సిపిఐ సంతాపం

**నంద్యాల టౌన్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు పోతిరెడ్డి సుబ్బారెడ్డి ఆకస్మిక మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తమ ప్రగాఢ సంతాపం వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ ఏఐఎస్ఎఫ్ ఉద్యమాలలో సహచరులుగా ఉంటూ విద్యార్థి సమస్యలపై అలుపెరుగని పోరాట చేసిన నాయకులు పోచరెడ్డి సుబ్బారెడ్డి ని చదువు అనంతరము ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఎంప్లాయిస్ గా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ నాయకత్వానికి ఎన్నో సహకారాలు అందించిన నాయకుడని కొనియాడారు.



## కాంప్లెక్స్ సమావేశాలను అడ్డుకుంటాం

**హొలగుంద ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** కాంప్లెక్స్ సమావేశాలను అడ్డుకుంటామని ఇంగళదహాల్,పెద్ద గోనెహాల్,ఎండి.హళ్ళి, తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు అడ్డుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక ఇంగలదహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఇంగలదహాల్, ఎం.డి.హళ్లి, పెద్ద గోనెహాల్ సర్పంచ్ లు పాఠశాల విద్యాకమిటి చర్మన్ లు గ్రామ పెద్దలు యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ తమ గ్రామ పాఠశాల కాంప్లెక్స్ ను యథావిధిగా కొనసాగించాలని అధికారులు అందరిని అన్ని విధాలుగా కోరినా పట్టించుకోకుండా శనివారం రోజున పాత మరియు నూతనంగా ఏర్పాటు చేసిన పాఠశాలల సమావేశాలను నిర్వహించడం అధికారుల మొండి వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. తమ యొక్క అభ్యంతరాలను పట్టించుకోకుండా ఎంఈఓ మరియు ఉన్నత అధికారుల నిర్లక్ష్యంను నిరసిస్తూ శనివారం రోజు జరిగే సమావేశాలకు ఉపాధ్యాయులను వెళ్ళనివ్వకుండా అడ్డుకుని తీరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల సర్పంచ్ లు ప్రమీదవతమ్మ, సుధాకర్,వెంకటరామిరెడ్డి విద్యా కమిటీ చైర్మన్ లు ఊరుకుంద,కొండయ్య,సునీత యూత్ సభ్యులు శేఖర్, బోడి, రఫీ, రాజు, మహనంది తదితరులు పాల్గొన్నారు.



### అన్ని అబ్రాడ్ కార్యాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు

## కృష్ణప్రసాదు శాసనసభ్యులు రామ్మోహన్


**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** విజయవాడలోని పటమటలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్ని అబ్రాడ్ కార్యాలయాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన గైడ్ లెన్స్ ఇచ్చి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలని అన్ని అబ్రాడ్ యాజమాన్యానికి సూచించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) , అన్ని అబ్రాడ్ సి.ఈ.ఓ కోవెలమూడి శివ ఎం.డి దారా వివేక్ , వారి శ్రేయోభిలాషులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య అవసరం

**మండల వ్యవసాయ అధికారి రాజారావు**

**గోపాలపురం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండలంలోనిప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి బి.రాజారావు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వాదాలకుంట, గోపాలపురం గ్రామాల్లో రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన సందర్భంగా వ్యవసాయ అధికారి రాజారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు సంబంధించిన పథకాలు లబ్ధి పొందాలి అంటే రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని అన్నారు. రైతులు ఆధార్ కార్డు, పొలం వివరాలను సమీపంలోని రైతు సేవా కేంద్రం లోగల వ్యవసాయ సహాయకులకు ఇచ్చి అగ్రీ స్టాక్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహిస్తారని తెలిపారు. ఆధార్ కార్డు లింకు మొబైల్ నెంబర్ కు వచ్చిన ఓటీపీల, బయోమెట్రిక్ ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నమోదు గ్రామ రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దారు తనిఖీ చేసి ఆమోదించడం జరుగుతుందని, పూర్తి చేయడానికి ఎవరికీ ఎటువంటి రుసుము చెల్లించవలసిన పనిలేదని సూచించారు. ఒక రైతుకు ఎన్ని గ్రామాలలో పొలం ఉన్నప్పటికీ ఏదో ఒక గ్రామంలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సరిపోతుందని సూచించారు. పీఎం కిసాన్ కు సంబంధించిన 19వ విడత నిధులు జమ కావడానికి కూడా ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని మార్చి 25వ తేదీ లోపుగా రైతులందరూ కూడా ఈ రిజిస్ట్రేషన్ పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ ఉద్యాన సిబ్బంది మూర్తి రాజు, మధు, భవాని పాల్గొన్నారు.



## దాతృత్వం చాటుకున్న మన్సూర్

**చిలమత్తూరు ఫిబ్రవరి 13సూర్య న్యూస్ :**మండల కేంద్రం లోని బీసీ కాలనీలొ నివాసం ఉన్న మన్సూర్ దాతృత్వం చాటుకున్నారు. ఆయన కుమారుడు శయన్ జన్మదిన సందర్బంగా కొడికొండ చెకపోస్ట్ లోని సమర్ధనం దివ్యాంగుల సంస్థలో కుటుంబ సభ్యులతో కలిసి దాదాపు 10 వేల విలువచేసే పెన్ డ్రైవ్ లు దివ్యాంగ విద్యార్థులకు పంపిణి చేసారు. జన్మదిన వేడుకలు దివ్యంగుల విద్యార్థులు సమక్షంలో జరుపుకున్నారు. కేక్, మితాయిలను పంచి పెట్టారు. దివ్యాంగుల సంస్థ వారు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ కుటుంబ సభ్యులు, ట్రైనర్ నరసింహమూర్తి, కవిత తదితరులు పాల్గొన్నారు.




### కూటమి ప్రభుత్వంలో దెందులూరులో...

# విధ్వంస పాలన సాగుతుంది

**చింతమనేని వైసీపీ నాయకులపై కక్ష సాధింపు...దెందులూరు మాజీ శాసనసభ్యుడు కొటారు అబ్బయ్యచౌదరి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 9 నెలల కాలం లో దెందులూరు నియోజక వర్గం లో విధ్వంస పాలన సాగుతుందని వై సి పి నాయకుల పై న కార్యకర్తల పైన దాడులు దౌర్జన్యాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని దెందులూరు మాజీ శాసన సభ్యులు కొట్టారు అబ్బయ్య చౌదరి అన్నారు,ఏలూరు పరిదిలో గల సత్రం పాడు పద్మావతి కళ్యాణ మండపం లో బుధవారం రాత్రి జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి అబ్బయ్య చౌదరి హాజరయ్యారు,ఇదే వివాహానికి దెందులూరు కూటమి ఎమ్ ఎల్ ఏ చింతమనేని ప్రభాకర్ కూడా వెళ్ళారు,అక్కడ కార్ ల పార్కింగ్ దగ్గర ఏర్పడిన చిన్న వివాదం చింతమనేని , కొ టారు అబ్బయ్య చౌదరి కార్ డ్రైవర్, నుండి అనే మహిళా కార్యక్రమంలో జానంపేట, బాబుల పైన బూతుల తూటాలు పే ల్చి కించపర్చి దాడికి పాల్పడ్డారని అబ్బయ్య చౌదరి అన్నారు,కళ్యాణ మండపం వద్ద చింతమనేని మహిళలు ఉన్నారనే ఇంగిత జ్ఞానం లేకుండా బూతు పురారణంఅందుకున్నారని అబ్బయ్య చౌదరి తెలిపారు. ఈ ఘటన పై గురువారం కొండలరావు పాలెం లో వై సి పి క్యాం ప్ కార్యాలయం లో అబ్బయ్య చౌదరి మీడియా సమావేశం నిర్వహించారు,ఈ సమావేశం లో కోటారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకొచ్చాక ఎమ్ ఎల్ ఏ చింతమనేని వై సీ పీ నాయకుల పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు,దెందులూరులో ఇటువంటి పరిపాలన ముందెన్నడూ జరగలేదన్నారు, కోటారు అబ్బయ్య చౌదరిని రాజకీయం గా కనబడ కూడదనే నిర్ణయం తో కొల్లేరులో అవినీతికి పాల్పడ్డాడని శ్రీపర్రు గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులను తన ఇంటికి పంపి డప్పులు కొట్టించి డాన్స్ లు వేయించడం పై అబ్బయ్య చౌదరి అగ్ర హం వ్యక్తం చేశారు, తన, ససోదరి ల కు తన కుటుంబం ఇచ్చిన బూములలోకి చింతమనేని తన అనుచరులను పంపి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మీకు కూడా ఆడపిల్లలున్నారని ఒక సారి గుర్తు పెట్టుకో అంటూ చింతమనేని నీ అబ్బయ్య చౌదరి సున్నితంగా హెచ్చరించారు,ఏలూరు కళ్యాణ మండపం దగ్గర జరిగిన దౌర్జన్యం ఘటనలో చింతమనేని బూతు పురాణం తో గుడివాడ ఎమ్ ఎల్ ఏ వెనిగళ్ళరాము చింతమనేని మందలించి అక్కడనుండి పంపారని అబ్బయ్య చౌదరి అన్నారు,ముఖ్యమంత్రి చంద్ర బాబుని,ఐ టి మంత్రి లోకేష్ బాబుని అడుగుతున్నా ఇటువంటి వ్యక్తి ద్వారా సమాజానికి ఏరకమైన సందేశం ఇస్తున్నారు,ఇటువంటి ఎమ్ ఎల్ ఏ నా మీరు సమ ర్ధించేది,అంటూ మీడియా ముఖంగా అబ్బయ్య చౌదరి ప్రశ్నించారు, ఇక ముందు ఎవరూ కూడా చింతమనేనినీ తనను వివాహాలకు పిలిచే పరిస్థితి లేదని ఈ సంఘటనతో తేట తెల్లమౌతుందన్నారు, ఈ సందర్భంగా కొఠారీ డ్రైవర్ నాగరాజు,జానం పేట బాబు మాట్లాడుతూ చింతన నేని ఒక ప్రజా ప్రతినిధి ననే సంగతి మరచి బూతులు తిట్టడం మంచి సాంప్రదాయం కాదని అన్నారు,బుధవారం రాత్రి ఏలూరు లో కళ్యాణ మండపం వద్ద జరిగిన సంఘటనను జిల్లా ఎస్ పి కి వివరించామనిఅబ్బయ్య చౌదరి మీడియా సమావేశం లో తెలిపారు.



### వల్లభనేని వంశీ అరెస్టులో

## కక్ష సాధింపు లేదు..

**కూనపురెడ్డి వీరబాబు**


**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** బంటుమిల్లి మండలంలోని నాగేశ్వరావు పేట టీడీపీ కార్యాలయంలో గన్నవరం మాజీ శాసన సభ్యుడు వల్లభనేని వంశీ అరెస్ట్ పై పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ ఆదేశాలతో టీడీపీ బంటుమిల్లి మండల అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు టీడీపీ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూనపురెడ్డి వీరబాబు మాట్లాడుతూ వంశీ అరెస్టు పై వైసీపీ దుస్ప్రచారం చేస్తుందని, కానీ తప్పులు చేసిన వాళ్లకు శిక్ష తప్పదని, గన్నవరంలో వంశీ చేసిన ఆగడాలు రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. అని దళితుడైనా టీడీపీ ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన ఘటన పై ఆ వ్యక్తి తల్లి యిచ్చిన ఫిర్యాదుపై వంశీని పోలీసులు విచారిస్తున్నారని అన్నారు. బంటుమిల్లి మండల డీసీ చైర్మన్ బొర్రా కాశీ మాట్లాడుతూ వైసీపీ హయాంలో తప్పులు చేసిన ప్రతి ఒక్కరిపై చట్ట ప్రకారం శిక్ష తప్పదని అన్నారు. కక్ష సాధింపు అనేది కూటమి ప్రభుత్వం పాలనలో ఉండదు అని ఆలా అని తప్పు చేసిన ఎవ్వడిని వదిలే ప్రసక్తి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యిల్లూరి లీలా కృష్ణ, ఎండీ నజీర్, ఆకునూరి రత్న కుమార్, సన్నాల ప్రసాద్, భూపతి రమేష్, యేసపోగు జక్రయ్య, పులగం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### రెండు సంవత్సరాల బాబుకి రక్తం ఇప్పిచ్చిన

## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్

**రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి**




**గుంతకల్లు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఆర్ టి హాస్పిటల్ నందు రెండు సంవత్సరాల బాబుకి బి పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా రక్తదాత బి పాజిటివ్ లెజెండ్ ముఖ్య సభ్యుడు కార్పెంటర్ దస్తగిరి కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి గోపి బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించిన రక్తదాతకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ఉండాలని మనసు పూర్తిగా కోరుకుంటు లెజెండ్ టీం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈరోజుతో దస్తగిరి 31 వ సారి రక్తదానం చేశాడు.

### మా హై స్కూల్ బాగు చేస్తున్నారు

## విద్యార్థులు ఆనందం

**ఎన్నాళ్ళ నుండో ఉన్న సమస్యకు ఎమ్మెల్యే తనయుడు బండారు సంజీవ్ పరిష్కారం**

**కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు కూటమి నాయకులు**

**ఆత్రేయపురం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మా హైస్కూల్ బాగు చేస్తున్నారంటూ విద్యార్థులు ఆనంద వ్యక్తపరుస్తున్నారు. ర్యాలీ గ్రామంలో సుమారు ఏడు ఎకరాల హై స్కూల్ గ్రౌండ్ ఎనిమిదో సంవత్సరాల నుండి అడవి ప్రాంతాన్ని తలపించేలా తుప్పలు పిచ్చి మొక్కలతో విష సర్పాలకు నిలయంగా మారింది. ఈ హై స్కూల్ గ్రౌండ్ లో పెద్ద పెద్ద పొడపాములు త్రాచు పాములు ఎక్కడపడితే అక్కడ విద్యార్థులకు కనిపించేవి. స్కూల్ విద్యార్థులు తల్లితండ్రులు పాములు భయంతో బిక్కుబిక్కుమంటు చదువును వెల్లబుచ్చేవారు. స్కూలు ఉపాధ్యాయులు సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం అవేది కాదు, అయితే గత పాలకులు సరైన దృష్టి పెట్టకపోవడం ఎంతో విశాలమైన హైస్కూల్ గ్రౌండ్ ఎవరికి ఉపయోగం లేకుండా అడవి ప్రాంతాన్ని సంతరించుకుంది. ఇలాంటి పరిస్థితి ఏర్పడిన ఈ హైస్కూల్ గ్రౌండ్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా కూటమి నాయకులు పెద్దలు జనసేన, టిడిపి యువత బండారు సంజీవ్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన తండ్రి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పడంతో, సంజీవ్ ర్యాలీ గ్రామ హైస్కూల్ పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులను ఉపాధ్యాయులను సమస్యను అడిగి తెలుసుకున్నారు. సత్వరం పరిష్కరించేందుకు గ్రామ నాయకులతో మాట్లాడి వెంటనే గ్రౌండ్ బాగు చేసి పనులు చేపట్టాలని, ఏదైనా అవసరం వస్తే తనను సంప్రదించాలని అవసరమైన ఖర్చు పెట్టుకుంటానని ఆయన అన్నారు. జనసేన పార్టీ ర్యాలీ ప్రెసిడెంట్ బందెల గురవయ్య, టిడిపి ర్యాలీ మెర్ల నాగయ్య, హై స్కూల్ చైర్మన్ చేదూరి దుర్గారావు, స్కూల్ హెచ్ఎం కెవివి సత్యనారాయణ, గ్రామ పెద్దలు కూటమి నాయకులతో కలిసి రెండు జె.సి.పి మిషన్లతో బాగు చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలీ హైస్కూల్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు,కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని, విద్యార్థులకు క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు అన్నారు.








## ఈనెల 16న జనసేన ఎన్టీఆర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి13 సూర్య న్యూస్** ఈ నెల 16వ తేదీన విజయవాడలో జరుగనున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం విజయవంతం చేయాలని కోరుతూ జగ్గయ్యపేట పట్టణం, విజయవాడ రోడ్డులోని జనసేన కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ విజయవాడ, మొఘల్రాజపురం, పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో మొట్టమొదటి సరిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు,సీనియర్ నేతలు, జనసేన పార్టీ శాసన సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంను జనసేన నియోజకవర్గ, మండల,గ్రామ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. అలానే ఉమ్మడి కృష్ణాజిల్లా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత జనసైనికుల మీద ఎక్కువగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బాడిశ మురళి కృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు(వాసు), తిరుమలగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, పట్టణ కౌన్సిలర్లు కొలగాని రాము,కాశీ వెంకట కిషోర్,తన్నీరు నాగేంద్ర, జిల్లా మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, కొ-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్, జనసేన నాయకులు షౌకత్ అలీ, ఆవాల భవానీ ప్రసాద్, జగ్గయ్యపేట మండల ప్రెసిడెంట్ తులసి బ్రహ్మం,వత్సవాయి మండల ప్రెసిడెంట్ రేగండ్ల వెంకట రామయ్య, పెనుగంచిప్రోలు మండల ప్రెసిడెంట్ తునికిపాటి శివ, మాజీ ఎంపిపిలు మాతంగి వెంకటేశ్వర్లు,గూడపాటి శ్రీనివాసరావు, జిల్లా జనసేన నాయకులు మాదాల వీరయ్య చౌదరి, లగడపాటి శంకర్, ఆంధ్ర ప్రదేశ్ బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్, మున్నేరు కాలువ చైర్మన్ యలమందల నారాయణ రావు, సర్పంచ్ లేళ్ల హరి కృష్ణ రెడ్డి, రాజా నాయక్, అగ్రహారం ఉప సర్పంచ్ కె శ్రీనివాస్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గాదెల రామారావు, జనసేన నాయకులు గింజుపల్లి నరసయ్య,గెల్లా పూర్ణ చంద్ర రావు,చిన్నిదుర్గా రావు వీర మహిళలు తుడుము శైలజ, వజ్రాల శిరీష, రామిశెట్టి తిరుమలాదేవి, కృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కొండమీద రాయుడు హుండీ లెక్కింపు





**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** మండలంలోని శ్రీ కొండమీద రాయుడు బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులు సమర్పించిన ముడుపులు కానుకలను దేవస్థానం దేవరకొండ పై గ్రామంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల ద్వారా దేవాదాయశాఖ ఉత్సవాల ప్రత్యేక అధికారి వన్నూర్ స్వామి సమక్షంలో గురువారం తాత్కాలిక హుండీలను లెక్కింపు చేయడం జరిగింది. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన బయట హుండీ ద్వారా 3,31,891 మూడు లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల తొంబయ్ ఒకటి కానుక రూపంలో సమకూరింది .భక్తాదులు చందాలు ద్వారా 65,770 వచ్చింది కల్యాణ కానుకల ద్వారా 19,508 వచ్చింది మొత్తం కలిపి 4,17,169 దేవస్థానానికి ఆదాయం వచ్చిందని తెలిపారు ఈ మొత్తాన్ని ఆదాయం దేవస్థానం అకౌంట్ కు జమ చేశారు తదుపరి ఆలయ పరిపాలనుకు అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుంది. .శాశ్వత హుండీల లెక్కింపు బ్రహ్మోత్సవాల ముగిసిన తరువాత చేపడతారు బ్రహ్మ రథోత్సవ కార్యక్రమాన్ని ఉత్సవాలను ద్విగ్విజయంగా నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన గ్రామ పెద్దలకు ఉభయ దాతలకు పోలీస్ డిపార్ట్మెంట్ విద్యుత్ శాఖ ఆర్ అండ్ బి పంచాయతీ రెవిన్యూ అధికారులకు ప్రజాప్రతి నిధులకు మీడియా పాత్రికేయులకు దేవాదాయ శాఖ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ధర్మకర్త నారాయణ స్వామి,కరణం చంద్రకాంత్,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏవియన్ ఇన్ఫ్లుఎంజా నివారణ,
# నియంత్రణకు కార్యాచరణ

**ఉంగుటూరు బాదంపూడిలో ఒక పౌల్ట్రీలో బర్డ్స్ ఫ్లూ శాంపిల్స్ పాజిటివ్ గా ల్యాబ్ నిర్ధారణ**

**బర్డ్స్ ఎక్కడ చనిపోతున్న పశు సంవర్ధక శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలి**

**: జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** ఉంగుటూరు మండలం బాదంపూడిలో పౌల్ట్రీలో బరల్డ్ బ్లూ శాంపిల్స్ పాజిటివ్ గా ల్యాబ్ నిర్ధారించినందున 10 కిలోమీటర్ల




పరిధిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.వె ట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం రాత్రి స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయ నుంచిఏవియన్ ఇన్ఫ్లుఎంజా నివారణ, నియంత్రణ కార్యాచరణ పై కలెక్టర్ వెట్రిసెల్వి పోలీస్, రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, ఫారెస్టు,డిపివో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, రవాణా తదితర శాఖల సమన్వయ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ ఉంగుటూరు ఒక పౌల్ట్రీలో బర్డ్ ఫ్లూ శాంపిల్స్ పాజిటివ్ గా ల్యాబ్ నిర్ధారించడం జరిగిందన్నారు. సంబంధిత మండల తాసిల్దారు ఎంపీడీవో పోలీస్ శాఖ అధికారులతో కూడిన రాపిడ్ టీం చురుకుగా పని చేయాలన్నారు. పౌల్ట్రీ ఉన్న సంబంధిత పరిధిలో ఒక కిలోమీటర్ రెడ్ జోన్ గాను, పది కిలోమీటర్లు సర్వేలెన్స్ జోన్ గా పరిగణించే అంశాలకు సమీక్షించారు. చనిపోయిన కోళ్ళను గోతిలో పూడ్చేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.బర్డ్స్ ఎక్కడ చనిపోతున్న ఆ ప్రాంతపు ప్రజలు, అధికారులు వెంటనే పశుసంవర్ధక శాఖకు వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. సంబంధిత ప్రాంతాల్లో అవసరమయిన చెక్ పోస్టు ఏర్పాటు చేయాలన్నారు.ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుతోపాటు వైరస్ లక్షణాలు గుర్తించేందుకు స్క్రీనింగ్ ఏర్పాట్లు చేయాలని వైద్యారోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏ ఒక్కరిలో కనిపించిన వారికి యాంటీ వైరస్ మందులు అందించేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. గడచిన ఐదు, ఆరు రోజుల్లో పౌల్ట్రీ నుంచి కోళ్లు ను ఏ ఏ ప్రాంతాలకు వాహనాల ద్వారా రవాణా అయిన సమాచారం తెలుసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సంబంధిత ప్రాంతాల పరిధిలో చికెన్ షాపులను గుర్తించి కొన్ని రోజులు షాపులను మూసివేయడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వారికి వెంటనే వైద్య సహాయాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్రిమిసంహారక కోసం పి పి ఈ, శానిటైజేషన్ మెటీరియల్‌లతో పూర్తిగా అమర్చబడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌ల (ఆర్ ఆర్ టి లు) తగినంత సంఖ్యలో ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బర్న్ ఫ్లూ లక్షణాలకు సంబంధించి ఎక్కడ నుంచి ఎటువంటి సమాచారం అందిన వెంటనే ఆ ప్రదేశానికి వెళ్లే విధంగా స్పందించాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి జిల్లాలో వలస పక్షులు వివరాలు వాటి మరణాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామపంచాయతీలు ప్రజలకు అవగాహన కల్పించే విధంగా టామ్ టామ్ చేయించాలన్నారు.

# బాల్య వివాహ రహిత మండలంగా తీర్చిదిద్దుదాం

**జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రు బాయి**

**ఎదిగే, వికసించే, చదువుకునే వయసులో బాలికలకు పెళ్లి చేయటం నేరం- గుగులోత్ లక్ష్మణ్ రావు**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** బయ్యారం బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గురువారం బాల్య వివాహాలపై





అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవన్ ఆధార్ సొసైటీ డైరెక్టర్ సక్రు బాయి మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాల బాలురకు పెళ్లి చేయటం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం జరిపించినా లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కారాగార శిక్ష , లక్ష రూపాయలు వరకు జరిమానా ఉంటుందని అన్నారు.బాల్య వివాహాలు ఆపటానికి సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్ 18001027222 లేదా1098 సమాచారం అందించాలని, తల్లిదండ్రులు, సంరక్షకులు, బంధువులు, పెళ్లి పెద్దలు, పూజారులు, పాస్టర్లు, ఫాదర్లు, ఖాజీలు, ఏ ఇతర వ్యక్తులైనా బాల్య వివాహాన్ని జరిపించినా.. షామియానా, బ్యాండ్ మేళం, ఫోటో, వీడియో గ్రాఫర్లు, కళ్యాణ మండపం యాజమానులు, వడ్డించే వారు వివాహ సమయంలో సేవలను అందించే వారు ఎవరైనా బాల్య వివాహానికి సహకరించినట్లైతే వారిపై చట్టపరంగా శిక్ష ఉంటుందని వివరించారు.పాఠశాలలోని బాలికలకు బ్యాడ్ టచ్, గుడ్ టచ్ గురించి వివరిస్తూ బాల్య వివాహ రహిత గ్రామం, మండలం దిశగా మనం అందరం కలిసికట్టుగా పని చేయాలని, బాల్య వివాహాల రహిత భారతదేశం కోసం పాటుపడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న పద్మావతి నగర్ మురికి కాలువలు

**మురుగునీటి దుర్గంధం తో ప్రజలు, ఇబ్బందులు...నిర్లక్ష్యంగా వహిస్తున్న నంద్యాల మున్సిపాలిటీ**

**నంద్యాల ఫిబ్రవరి 13సూర్య న్యూస్** పట్టణంలోని పద్మావతి నగర్ మెయిన్ కాలువ లో గత కొన్ని నెలలుగా మురుగు నీరు, చెత్త, కాలువలో నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది, ఈ కాలువల లో మున్సిపాలిటీ వారు చెత్త తీసి నెలలు గడుస్తున్న మళ్లీ తొలగించకపోవడం వలన మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని నంద్యాల ప్రజలు హోటల్ యజమానులు భయంకు గురవుతున్నారు ,మున్సిపాలిటీ అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,పట్టణంలో నివసించే ప్రజలు 24 గంటలు ఇక్కడే ఉన్న బిర్యానీ హోటల్స్ టి హోటల్స్ టిఫిన్ సెంటర్స్ ఇక్కడే ఈ పద్మావతి నగర్ ఏరియాలో ఉండడం హోటల్ ముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీ తమ తలరాతలు ఇంతేనని హోటల్ యజమానులు గడుపుతూ వస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతుండటంతో అనేక మందికి వినియోగదారులు రోగాల భారిన పడుతున్నారు. పగలు,రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది,ఈ అస్తవ్యస్త డ్రైనేజీ , చెత్త , తీయకపోవడం






కారణంగా స్థానిక హోటల్ వ్యాపార యజమానులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి, హోటల్ యజమానులు వాపోతున్నారు ,అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి,ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రజలు వినియోగదారులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి,అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా కాలువను శుభ్రం చేయాలని ప్రజలు వ్యాపారస్తులు కోరుతున్నారు.

## అశేష భక్త జనుల మధ్య శ్రీ షిరిడి సాయిబాబా
# విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**డోన్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** డోన్ పట్టణ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపాన నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ శిరిడి సాయిబాబా నూతన మందిర నిర్మాణంలో శ్రీ శిరిడి సాయిబాబా



విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం గురువారం అశేష భక్తజనుల మధ్య విశేషంగా జరిగింది. తెల్లవారు జామునే ఆలయ కలేశం ప్రతిష్ఠ పూజా కార్యక్రమాన్ని యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి ప్రతిష్టించారు. అనంతరం వేద పండితుల మధ్య స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరపున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవానికి తరలివచ్చిన ముఖ్య అతిధులుశ్రీ శిరిడి సాయిబాబా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ పూజా కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్ర రోడ్డు భవనల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి,పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాంబాబు,మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, కేఈ ప్రతాప్,ఆల్లగడ్డ ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ తమ్ముడు భూమ విఖ్యాత్ రెడ్డి,ప్రభుత్వ ఉన్నత అధికారులు హాజరు కావడంతో వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.

## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమ అరెస్టును
# తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని పై కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని పోలీసులు ఇబ్బంది పెట్టి తనతో కేసు పెట్టించారని చెప్పి సత్య వర్ధన్ కేసు వాపసు తీసుకున్నాడని ఆయన దీన్ని ప్రిస్టేజ్ గా తీసుకొని కావాలనే కిడ్నాప్ అంటూ తప్పుడు కేసులు పెట్టి వంశీని అరెస్టు చేయటం కూటమి ప్రభుత్వం యొక్క మొండి వైఖరికి నిదర్శనం



అన్నారు. చట్టానికి వ్యతిరేకంగా తమ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెట్టినా అందరికీ చట్టంతోనే సమాధానం ఇస్తామని అన్నారు. అంతేకాకుండా ఇలాంటి తప్పుడు కేసులకు కోర్టులు కూడా గ్రహించి తమకు న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తోందని గత కొన్ని నెలలుగా వైకాపా నాయకులను కార్యకర్తలను తప్పుడు కేసులతో వేధిస్తూ కూటమి ప్రభుత్వం తన అధికార మదాన్ని చూపకనే చూపుతోందన్నారు. ప్రజలు వీటన్నిటిని చూస్తున్నారని రాబోయే కాలంలో వీటికి తప్పకుండా తాము తమ పార్టీ నాయకులు సమాధానం చెబుతామని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు లోకనాథ్, బర్మే పెద్దయ్య, సర్వర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ల కెమెరాల పర్యవేక్షణలో
# బ్రహ్మ రథోత్సవ వేడుకలు

**హిందూపురం ఫిబ్రవరి 13సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శ్రీ పేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవంలో పోలీసులు డ్రోన్లతో నిఘా నీడలో వుంచారు.



హిందూపురంలో బుధవారం జరిగిన పేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలలో ఎటువంటి సంఘటన తలెత్తకుండా ప్రత్యేక డ్రోన్లతో నిఘా ఏర్పాట్లు చేశారు . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడంతో హిందూపురం సిఐలు రాజగోపాల్ నాయుడు , కె.జనార్ధన్ , ఆంజనేయులు పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టడమే కాక సాంఘిక శక్తులపై దృష్టి సారిస్తూ పిట్ ప్యాకెట్ ,చోరీలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచారు. రథోత్సవం జరుగుతున్న సందర్భంగా ఆ పరిసర ప్రాంతాలలో పాటు పట్టణ చివర ప్రాంతాలలో నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా ఉంచారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు సీఐ సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్ధన్ ,ఆంజనేయులు తమ సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్ తడితర నేరాలు అరికట్టేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ ఎటువంటి సంఘటన లు కరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ దృశ్యాలు చిత్రీకరిస్తున్న సందర్భంలో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.పోలీసులకు కృతజ్ఞతలు తెలియచేసారు.

## అట్టహాసంగా ఎల్ ఎల్ సి డి.సి.చైర్మన్
# మిక్కిలినేని వెంకట శివప్రసాద్ జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులు**

**హొళగుంద ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్ ఎల్ సి డి సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ జన్మదిన వేడుకలను మండలంలోని తెదేపా సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్, శివన్న గౌడ్, మిక్కిలి నేనే శ్రీనివాసులు,కాడప్ప, దుర్గయ్య, మురళీధర్ ఆచారి, అబ్దుల్ సుభాన్, మోయీన్,అయ్యప్ప,విజయ్, జాకీర్ ,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు కేకును కట్ చేసి



కార్యకర్తలకు మిఠాయిలను తినిపించారు. అనంతరం బీసీ చైర్మన్ వెంకట శివప్రసాద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గుంతకల్ లెజెండ్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ రంజాన్ వారి సౌజన్యంతో కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సుమారుగా 21 మంది కార్యకర్తలు రక్తదానాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం రాజా పంపన గౌడ్ తదితరులు మాట్లాడుతూ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ సేవా దృక్పథంతో ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని అలాంటి వారి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మరి కొంతమంది కార్యకర్తలకు స్ఫూర్తిని ఇచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బళ్ళారి లాయర్ కాలింగ, మంగయ్య, పంచగుండుగ వెంకటేష్, జంగాల రామాంజిని,సుళువాయి రాఘవేంద్ర చౌదరి,తోక వెంకటేష్ ,జంబాపురం బసవ, హెబ్బటం పకీరప్ప, వంద వాకిలి శేషప్ప,సుభాన్, తోక వీరేష్, తదితర గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రోడ్లు సరిగా లేక దుమ్ము ధూళితో...
# అనారోగ్యాలకు పాలవుతున్నా పట్టించుకోరా...!

**రోడ్లను వేయండి మహాప్రభో అంటూ ఆలూరు ప్రజల మొర**

**ఆలూరు (రూరల్) ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** పట్టణం లో ఎన్నో ఏళ్లుగా తాలూకా కేంద్రంగా ఉన్నా కూడా ఆలూరు పట్టణంలో సరైన రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆలూరు పట్టణంలోని పలు దుకాణదారులు, మరియు పట్టణ వాసులు గురువారం స్థానిక ఆలూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాలను అడ్డంగా పెట్టి ధర్నాను చేపట్టి నిరసనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు పట్టణంలో రహదారులు సరిగా లేక వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళి అధికమై ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. అంతేకాకుండా ముసలి ముతక ముఖ్యంగా చిన్నారులు ఈ దుమ్ము దూళి వల్ల దగ్గు జలుబు డస్ట్ ఎలర్జీలతో ఇబ్బందులు









ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాకుండా రహదారులు గుంతల మయంగా మారి రాళ్లు తేలడంతో టూవీలర్ బైక్ నడిపే వారు సైతం ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు ప్రజాప్రతి నిధులు ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంతాల రహదారులు కూడా నిర్మించి ప్రజల అవస్థలకు మోక్షం కలిగించాలనే వారు కోరారు. పట్టణవాసులు, దుకాణదారుల నిరసనలకు సిపిఐ మండల కార్యదర్శి భూపేష్ కూడా తమ మద్దతును తెలుపుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆలూరు నియోజకవర్గ సమస్యలను తీర్చే ప్రభుత్వాలు మాత్రం ఇంతవరకు రాలేదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో దుకాణదారులు పట్టణ ప్రజలు రాకపోకల వాహనదారులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

**వేమన సతీష్ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ శాసనసభ్యులు**

## అరవ శ్రీధర్ ఖాదీ చైర్మన్ కోటేశ్వరరావు

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 13సూర్య న్యూస్:**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ తాన తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా అధ్యక్షుడు వేమన



సతీష్ పుట్టిన రోజు వేడుక రాజంపేట అశోక గార్డెన్స్ కల్యాణ మండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ ఆరో శ్రీధర్ రాష్ట్ర ఆది చైర్మన్ కేకే చౌదరి హాజరై శు భాకాంక్షలు ఈ కార్యక్రమం లో బికమ్మపల్లి సర్పంచ్ చప్పిడి రమేష్ బాబు సురేష్ బాబు రాజంపేట పార్లమెంటు పరిధిలోని కూటమి నాయకులు నాయుకులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్ల ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని చింతకుంట మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక



రీచ్ లలో స్టాక్ రిజిస్టర్లు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మరణించిన రైతుకు గ్రూపు ఇన్సూరెన్స్ అందచేత


**సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి**



**మహబూబాబాద్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు గా కలిగి ఉండి 59 సంవత్సరాల లోపు చనిపోయిన వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ క్రింద బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా రామచంద్రపురం గ్రామపంచాయతీ బానోత్ దేవ్లా మరణించడంతో వారి కుమారుడు బానోత్ మంగీలాల్ కి సొసైటీ ఆవరణలో గురువారం 50,వేల రూపాయలు అందజేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ.సీఈఓ,అనూష ,రైతులు తగిర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**బూర్గంపాడు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని సారపాక తాళ్లగుమ్మూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత సత్యనారాయణ స్వామి 29వ



బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయంలో గురువారం ఉదయం 9 గంటలకు అంగరంగ వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వేద పండితులిచే ఘనంగా నిర్వహించారు. ఆలయంలో మొదటగా గణపతి పూజ ,నవగ్రహ పూజ నిర్వహించిన అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతమును దంపతులచే వేద పండితులు నిర్వహించారు, సత్యనారాయణ స్వామి వ్రతం యొక్క విశిష్టతను, సత్యనారాయణ స్వామి వ్రత కథలను భక్తులకు వేద పండితులు తెలియజేశారు అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులు అందజేశారు , బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి సత్యనారాయణ స్వామి వారు సతీ సమేతంగా ఊరేగింపు కార్యక్రమం భక్తుల కోలాహలంల మధ్య కన్నుల పండుగ జరుగుతుంది. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఇలాంటి దైవ కార్యములలో పాల్గొనడం మా అదృష్టం పూర్వజన్మ సుప్రభాతంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విశిష్ట గుర్తింపు సంఖ్యతోనే సంక్షేమపథకాలు వర్తింపు

**-మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 13 సూర్యన్యూస్** ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా అవసరం అని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. గురువారం దిగవూరు పంచాయతీ సమావేశంలో ఆయన ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య



నమోదు, ప్రాముఖ్యత వివరించారు. ప్రతి ఒక్కరూ రైతు సేవా కేంద్రానికి వెళ్లి రైతు పేరు, ఊరు, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ బుక్కు , మరియు ఆధార్ కి లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలను అందించాలన్నారు. ఏ ఓ ధనలక్ష్మి మాట్లాడుతూ నమోదు ప్రక్రియ పూర్తయ్యాక రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుతారన్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య తోనే పంటల భీమా, పి యం కిసాన్ యోజన,పంట నష్ట పరిహారం,అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పరికరాలపై రాయితీలు వంటి పథకాలు పొందుతారన్నారు. రైతులందరూ వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరును నమోదు చేసుకోవాలన్నారు లేనిపక్షంలో ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు పొందే అవకాశాలు కోల్పోతారన్నారు. రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డప్ప రెడ్డి రమణారెడ్డి వెంకటరత్నం వెంకట నాగులు రెడ్డప్ప రెడ్డి నారాయణ వ్యవసాయ శాఖ సిబ్బంది దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే మరో ముందడుగు

**ఐదు కోట్ల నిధులతో ఉదయగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**మెట్ట ప్రాంతంలో విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత త్రాగునీటికి ప్రత్యేక ప్రణాళిక...ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్**

**ఉదయగిరి ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** ఉదయగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మరో ముందడుగు వేశారు. మొదటి అడుగు వింజమూరులో దయాలసిస్ సెంటర్ ఏర్పాటు, చేసి వైద్యానికి మొదట ప్రాధాన్యతనిచ్చారు. రెండో అడుగుగా ఉదయగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి గురువారం ఉదయం, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి కళాశాల ప్రిన్సిపాల్ మరియు స్థానిక నేతలు విద్యార్థిని విద్యార్థులు, ఘన స్వాగతం పలికారు. అనంతరం భూమి పూజ కార్యక్రమాన్ని చాప్రోత్తకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో నా దృష్టికి వచ్చిన అనేక సమస్యలను పరిష్కరించాలని ఇంకా పరిష్కరించాల్సినవి ఉన్నాయని తెలిపారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా నిరంతరం అందుబాటులో ఉంటూ ఉదయగిరి అభివృద్ధి ప్రజల సంక్షేమం వైపు దృష్టి సాధిస్తున్నట్లు తెలిపారు. నేను ఎక్కడ ఉన్నా నియోజకవర్గాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయాలన్న తపనతో ఉన్నట్లు తెలియజేశారు. మొదటి అడుగు వింజమూరులో దయాలసిస్ సెంటర్ రెండవ అడుగు ఉదయగిరి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి భూమి పూజ చేశానని తెలిపారు. ఇందులో మూడు కోట్ల 50 లక్షలు భవనాలకు 75



లక్షలు పాత భవనాల మరమ్మతులకు మరో 75 లక్షలు ల్యాబ్ టెక్నికల్ వర్క్ లాంటి వాటికి ఉపయోగించి విద్యకు ఆర్థిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 30 మినరల్ వాటర్ ప్లాంట్స్ ను అవసరమైన చోట్ల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిని కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. సీనియర్ నాయకులు మరియు జర్నలిస్టులు పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటున అందించాలని తెలిపారు. మీకు తెలిసిన విలువైన సమాచారం ఇవ్వడంతో పాటు, సూచనలు సలహాలు అందజేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మాజీ హౌసింగ్ సొసైటీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, ఉదయగిరి బిజెపి ఇంచార్జ్ కదిరి రంగారావు, ఉదయగిరి జనసేన ఇంచార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, ఏపీయి డబ్ల్యూ ఐ డి సి నెల్లూరు, ఈ ఈ పి సుబ్బరాయుడు, ఉదయగిరి మాజీ సర్పంచ్ ఎస్ కే రియాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామి, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, ఎస్ డి సందాని, మేకపాటి మాల్యాద్రి, కాంట్రాక్టర్ గడ్డం శ్రీనివాసులు, నల్లిపోగు రాజా, బొజ్జ నరసింహులు తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

**చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**చర్ల ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.





గురువారం చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని దయాలసిస్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభిచారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలో మందులు అందించే గది, రక్త పరీక్ష కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డ్, గర్భిణీ స్త్రీల వార్డ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డ్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో త్రీఫేస్ విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని టీ ఎస్ ఎం ఐ డి సి డిఈ ను ఆదేశించారు. కలెక్టర్ స్థానికులతో మాట్లాడారు. గిరిజనులు అధికంగా నివసించే ఈ ప్రాంతంలో దయాలసిస్ సేవలను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా స్థానికులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో దంత వైద్యులు ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం అందించడానికి తగిన పరికరాలు లేవని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చుట్టుపక్కల గ్రామాల్లో సికి సెల్ ఎనిమియా తల సేమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారు రక్తం మార్పిడి చేయించుకొనుటకు భద్రాచలం వెళ్లవలసి వస్తుందని, కావున రోగులకు ఇబ్బంది కలగకుండా బ్లడ్ బ్యాంకును ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ ఆసుపత్రికి కావలసిన సామాగ్రి కి సంబంధించిన ప్రతిపాదనలు పంపవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందువలన ఎన్నికల అనంతరం ప్రతిపాదనలు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి సి హెచ్ ఓ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, దయాలసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, టి ఎస్ ఎం ఐ టి సి ఇంజనీర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్సై నవీన్

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 13 సూర్యా న్యూస్:** పట్టణం నందు ఎస్సై నవీన్ పోలీస్ కార్యాలయ సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనాలపై భారీ కంటైనర్లు తీసుకువెళ్లడం ట్రాఫిక్



అంతరాయమని వాహనదారులకు అపరాధ రుసుము వేయడం జరిగింది బుల్లెట్ వాహనదారులు సౌండ్ పొల్యూషన్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బుల్లెట్ వాహనదారులై నటువంటి యువతకు నవీన్ హెచ్చరిక జారీ చేశారు అనంతరం హెల్మెట్ తప్పనిసరి ధరించాలని లైసెన్స్ ఆర్ సి అందుబాటులో ఉంచుకొని ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ద్విచక్ర వాహనాలపై త్రిబుల్స్ వెళ్లకూడదని త్రిచక్ర వాహనదారులు పరిమితి ప్రకారం ప్యాసింజర్స్ ని ఎక్కించుకోవాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## శేష వాహనంపై శ్రీ రంగనాథుడు దర్శనం

**పులివెందుల ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పూల0 గల్ల సర్కిల్ నందు భక్తులకు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమీతుడైన శ్రీ రంగనాథుడు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు



పులివెందుల ఆర్య వైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఈ శేష వాహన సేవ కార్య క్రమాలను నిర్వ హించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ పలువు రు సంఘ పెద్దలు స్వా మివారిని దర్శిం చు కుని పూజలు నిర్వహించారు. అం తకుమునుపు ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణలు స్వామివారిని పూజించి, ఉత్సవాలను పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ నేతృత్వంలో అర్చకులు శశిధర్ స్వామి, రాజసింహ శర్మ నాగ ఫణీంద్ర శర్మ లు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారు పులివెందుల పూలంగల్ల ప్రాంతం నుంచి శ్రీనివాస హాల్ రోడ్, ముత్యాల వారి వీధి, శ్రీకృష్ణదేవరాయ నగర్, అమ్మవారి శాల వీధుల మీదుగా నగరంలో ఊరేగారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంశి అరెస్టుతో అరాచకాలకి, అక్రమాలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు అంతం

**వైసీపీ అధికారం కోల్పోయిన ఆగని దళితులపై దాడులు**

**వంశి అరెస్టుపై చంద్రబాబు, లోకేష్, యార్లగడ్డలకు కృతజ్ఞతలు తెలియజేసిన బాపులపాడు మండల టీడీపీ నేతలు**

**విజయవాడ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** గన్నవరం నియోజకవర్గంలో అరాచకాలకి, అక్రమాలకు, దౌర్జన్యాలకు, దోపిడీలకు పాల్పడిన మాజీ ఎమ్మెల్యే, వల్లభనేని వంశి అరెస్టుపై చంద్రబాబు, లోకేష్, యార్లగడ్డలకు కృతజ్ఞతలు తెలియజేసిన బాపులపాడు మండల టీడీపీ నేతలు. గురువారం నాడు కృష్ణా జిల్లా, బాపులపాడు మండలంలోని వీరవల్లి గ్రామంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి, పుట్టా సురేష్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు, నాగార్జున సాగర్ లాల్ బహదూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటి చైర్మన్, కోట వీరబాబు మాట్లాడుతూ, గత వైసీపీ పాలనలో విచ్చలవిడిగా రెచ్చిపోయి పేదలు, ఎస్సీలు, ఎస్టీలతో పాటు ప్రజలపై దాడులు చేసి దౌర్జన్యాలకు పాల్పడిన వైసీపీ నేతల పాపాలు ఒక్కొక్కటిగా పండుతున్నాయి. ఆ కోవలోనే అరాచకాలకు పాల్పడి అధికారం పోయిన వెంటనే చేసిన పాపాలకు కటకటాల్లోకి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో కలుగులోకి వెళ్లి దాక్కున్న గన్నవరం మాజి ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నేడు పోలీసులు ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ కేసులో హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ, సైకో బ్యాచ్ వైసీపీ నాయకులతో వందలాది మందితో గన్నవరం టీడీపీ కార్యాలయం మీద దాడి చేయించాడు. అంతే కాకుండా దగ్గరుండి కార్యాలయాన్ని, కార్లను తగలబెట్టించాడు. ఇలా అనేక అఘాయిత్యాలకు పాల్పడ్డారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, అన్న ఎన్టీఆర్ కుమార్తె, సీఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై



ముందుగా నోరు పారేసుకున్న వంశీ అరెస్టుపై ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మహిళ అని చూడకుండా నాపై పలుమార్లు మాటలతో చెప్పలేని విధంగా వంశి తమ సైకో బ్యాచ్ తో దూషణలు చేపించారు. గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో అక్రమ కేసులు, దాడులు, కబ్జాలు, సెటిల్‌మెంట్లతో ప్రజలకు వంశీ అనుచరులు నరకం చూపించారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమవరప్రసాద్ మాట్లాడుతూ, దొంగపట్టాల పంపిణీ చేసిన చీటర్, బాపులపాడులో హత్యాయత్నంతో పాటు ఎన్నో అక్రమాలకు వంశీ కేరాఫ్ గా ఉన్నాడు. ఈ దుర్మార్గాలపై ప్రశ్నించిన మా నేతలపై నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడాడు. కంసుడిలా మా పార్టీ నుండి వెళ్లి మా పార్టీపైనే విషం చిమ్మాడు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలవరం మట్టి పట్టిసీమ కాలువ పందికొక్కలాగా వంశీ, అనుచరులు అంతా కూడా దోచుకున్నారు. బ్రహ్మలింగం చెరువు, దేవుడి బొమ్మలు కూడా అక్కడ దేవుడి విగ్రహాలు పురాతనమైన దేవాలయం హైకోర్టు కూడా చివాట్లు పెట్టి మొట్టికాయలు వేసింది. ఆ బ్రహ్మలింగం చెరువు మట్టి.. ఆ పోలవరం గట్లు మట్టి.. పట్టిసీమ కాలువలె పోలవరం రైట్ కెనాల్ గ్రావులు పందికొక్క లాగా వందల కోట్లు దోపిడి చేశారు. ఇవన్నీ కూడా విజిలెన్స్ విచారణలో త్వరితగతిన కేసులు నమోదు చేయాలి. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్ మాట్లాడుతూ, టీడీపీ కార్యకర్తల మనోభావాలు అర్థం చేసుకుని వంశి అరెస్టుకు కారణమైన ఎమ్మెల్యే వెంకట్రావుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మజ్జిగ నాగరాజు, పిల్లా రామారావు, మందాడి రవీంద్ర, లంక అజయ్ కుమార్, ఈలాప్రోలు నళిని కాంత్, తదితరులు పాల్గొన్నారు.

### పుష్కర్ ఘాటు సమీపంలోని చిత్రాంగి ప్యాలెస్ వద్ద

## పోలీసులు ద్విచక్ర వాహనాలు తనిఖీ

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి13 సూర్య న్యూస్:** సిటీలో పలుచోట్ల ద్విచక్ర వాహనాల తనిఖీ చేపట్టారు. గురువారం సాయంత్రం స్థానిక పుష్కర్ ఘాటు సమీపంలోని చిత్రాంగి ప్యాలెస్ వద్ద పోలీసులు ద్విచక్ర వాహనాలు ఆపి తనిఖీ చ్చేరు.వాహన దారుల సి బుక్, లైసెన్సు, ఇన్సూరెన్స్, వాహనాలపై పాత పెనాల్టీలు ఏమైనా ఉంటే చెక్ చేశారు.సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, త్రిబుల్ రైడ్ వాహనాలను ఆపి ఎస్సై వి సత్యనారాయణ ఆధ్వర్యంలో వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వారికి సూచనలు ఇచ్చారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ యాక్సిడెంట్లు జరగకుండా బాధ్యతగా ఉండాలని ఆయన కోరారు.



### గ్రామదేవత మాతృశ్రీ గంగంపాలెం...

## సోమలమ్మ అమ్మవారి జాతర

**ఉత్సవాల్లో పాల్గొన్న కంబాల శ్రీనివాసరావు**

**లక్కీడ్రా ద్వారా 100 మంది మహిళలకు ఉచితంగా చీరలు పంపంణి**

**తూర్పుగోదావరి/గోకవరం ఫిబ్రవరి 13సూర్య న్యూస్:** మండల పరిధిలోని గంగంపాలెం గ్రామంలోని గురువారం జరిగిన గ్రామదేవత మాతృశ్రీ సోమాలమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు, మహిళలు హరతులు పట్టి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని కంబాల శ్రీనివాసరావు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమానికి 10,116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మన సంపాదనలో ఎంతో కొంత సమాజ అభివృద్ధికి ఖర్చు చేయాలన్నారు. మనతో పాటు సమాజం కూడా బాగుపడాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలకు మరింత సేవా చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టినట్లు వెల్లడించారు. తను రాజకీయాలకు సంపాదించుకోవడానికి రాలేదని, ప్రజలకు ఖర్చు పెట్టడానికి వచ్చానన్నారు. అనంతరం లక్కీడ్రాను నిర్వహించారు. 600 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేసుకోక లక్కీ డ్రాలో 100 మంది గెలుపొందారు. గెలుపొందిన వారికి ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, ఉంగరాల మణిరత్నం, దేశాల నరేష్, బలిజ బాబురావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ముక్కంటి బ్రహ్మోత్సవాలకు కలెక్టరుకు ఆహ్వానం

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 13సూర్య న్యూస్ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ ను ఆహ్వానించారు. ముక్కంటి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి గురువారం తిరుపతిలో కలెక్టరును కలసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఇందుకు కలెక్టరు వెంకటేశ్వర్ అంగీకరించారు. అనంతరం ఈవో బాపిరెడ్డి సంయుక్త కలెక్టరు శుభం బన్సల్ ను ఆహ్వానపత్రిక అందజేశారు.



## ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.04కోట్లు

శ్రీకాళహస్తి ఫిబ్రవరి 13సూర్య న్యూస్ శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.2,04,62,123లు వచ్చింది. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో గురువారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు62.6గ్రాముల బంగారం, 635.8కిలోల వెండి, 198నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 4వ తేదీ నుంచి 40రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



### ఏలూరు జిల్లాలో 2024-25 రబీ పంట

## ధాన్యం సేకరణకు ముందస్తు చర్యలు

**సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.దాత్రిరెడ్డి**

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** రాబోవు 2024-25 రబీ పంట కాలములో ధాన్యం కొనుగోలుకు ధాన్యం పండించు రైతుల ఖచ్చిత వివరములు పూర్తి పారదర్శకముగా పంట నమోదు చేసి, ఈ కెవైసి త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులుఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లో 2024-25 రబీ ధాన్యం సేకరణకు ముందస్తు ప్రణాళిక అమలు లో భాగముగా జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా అగ్రిట్రేడ్ మార్కెటింగ్ అధికారి జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్, తూనికలు, కొలతల సహాయ కంట్రోలర్ జిల్లా కోపరేటివ్ అధికారి, దాన్యం కొనుగోలు సహాయ ఏజన్సీల జిల్లా అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు,అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వ్యవసాయ శాఖ వారిచే నమోదు చేయబడిన ఆ పంట ఆధారముగా మాత్రమే జరుగుతుందని, జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతు పేరును కౌలు రైతుల పేర్లను ఖచ్చితముగానమోదు చేయాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుటకు కావలసిన గోనే సంచులను రైస్ మిల్లర్లు ముందస్తుగానే పరిశీలించి మంచి స్థితిలో గల గోనే సంచులను ముందుగానే జిల్లా కోపరేటివ్ అధికారి నిర్దేశించిన గోడౌన్లలో ఉంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై,ప్రభుత్వం రైతులకు కల్పించు సౌకర్యములపై చెల్లించు ఖర్చుల విషయములను రైతులకు గ్రామసభల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలని, కరపత్రములు, బ్యానర్లు ద్వారా కూడా అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ వి శ్రీలక్ష్మి, డీఎస్ఓ ఆర్ ఎస్ ఎస్ రాజు, డిసివో శ్రీనివాస్, అర్టీ వో మదాని,వివిధ శాఖల అధికారులు,రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిడిపి ఇసుక రీచ్ కొరకు పర్యావరణ మరియు ప్రజాభిప్రాయ సేకరణ

**కొవ్వూరు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న కొవ్వూరు మండలంలోని చిడిపి గ్రామంలో ఉన్న చిడిపి ఇసుక రీచ్ కొరకుఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా చిడిపి గ్రామంలో ఉన్న గోదావరి నదులలో 48.3 హెక్టార్లలో సుమారుగా 483000 మీటర్ల సాధారణ ఇసుక తవ్వకాలు గురించి చిడిపి గ్రామంలో ఉన్న పంచాయతీ ఆఫీస్ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారుఅలాగే ఈ నదీ పరివాహక ప్రాంతంలో సుమారు ఒక పది కిలోమీటర్ల రేడియస్ లో ఈ యాక్టివిటీ చేయడం ద్వారా ఇక్కడ ఉన్నటువంటి ప్రకృతి పరంగా పర్యావరణంగా ఉన్నటువంటి జీవజాతులు గాని జంతువులకు గాని ముఖ్యంగా ఫ్లోరా అండ్ ప్రకృతి పరంగా మరియు ఇక్కడ ఉన్నటువంటి వాటికి ఏవిధమైన నష్టం లేకుండా ఉండటానికి మనం ఏ రకమైనటువంటి కార్యక్రమాలు తీసుకోవాలని ఇప్పటివరకు చాలా టీమ్స్ పనిచేసి రిపోర్ట్స్ కూడా మనకి ఇవ్వడం జరిగింది ఈ రేపోర్ట్స్ ని మన గ్రామపంచాయతీలో మీకందరికీ కూడా తెలియజేయడం జరిగింది అని ఇందులో భాగంగా మనము ఈ పర్యావరణానికి ఇబ్బంది లేకుండా పర్యావరణ నష్టం జరగకుండా ఈ కార్యక్రమంలో ఎలాగ నిర్వర్తించుకోవాలి దీనికి ఉన్నటువంటి నియమ నిబంధనలను ఇందులో భాగంగా మనము ఈ పర్యావరణానికి ఇబ్బంది లేకుండా పర్యావరణ నష్టం జరగకుండా ఎలాగ నిర్వర్తించుకోవాలి అని తెలిపారు ఈ సందర్భంగా నది పొడవు మరియు వెడల్పులో నిరంతరంగా అడపా దడప్ప



ఇసుక దంతర్లు మరియు నది ఒడ్డున ఉన్న ఇసుక గుట్టలు నది యొక్క పొడవు మరియు వెడల్పులో భారీ ఎత్తుకోతకు కారణమవుతాయి అని అందువల్ల 10 నుంచి 15 అడుగుల ఎత్తు వరకు ఉన్న స్థానిక వాస్తవికతను పరిగణలోకి తీసుకోవటానికి మంచి అవగాహన ఉండాలి కదలికలు నియంత్రించడం మరియు మొదలైన వాటిని గురించి అవగాహన కల్పించబడుతుంది కేవలం 20 కిలోమీటర్ల వేగంతో మరియు అప్రోచ్ రోడ్డులో నలభై కిలోమీటర్ల వద్ద వాహనాలను తరలించాలని డ్రైవర్లకు కచ్చితంగా ఆదేశాలను దారి చేయబడుతుంది పని విధానము 2016 పర్యావరణము అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ ఇసుక ప్రవఖం కోసము అమలు మరియు పర్యవేక్షణ మార్గదర్శకాలు 2021 మైనింగ్ కార్యకలాపాలు ఒకటి పాయింట్ల మాత్రమే తీసుకొని ఉన్నారు ఉదయం 5 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిర్వహించబడుతుంది రాత్రి సమయంలో వీచి స్థలంలో ఇసుక రవాణా చేసే వాహనాలను నిలిపి ఉంచబడవు ఎటువంటి పరిస్థితి ఉపయోగించ బడుతుంది పర్యావరణం నిర్వహణ ప్రణాళిక స్థిరమైన అభివృద్ధి ప్రయత్నం గా మార్చడానికి ప్రతికూల ప్రభావాలను నెగటివ్ ఏమన్నా ఉంటే తగ్గించడానికి ఉత్తమ పర్యావరణ పద్ధతులు అనుసరించడానికి బలమైన నిబద్ధత్వం ఇక్కడ వివరించబడింది జీవరాసులు మరియు సమీపంలోని పర్యావరణ వ్యవస్థను క్రమం తప్పకుండా పర్యవేక్షించబడుత ుంది వాహనములు పరిమిత వేగంతో ప్రయాణించటం వలన దుమ్ము ధూళిని తగ్గించడానికి మరియు చుట్టుప్రక్కల పరిసర నివాస ప్రాంతాలకు దుమ్ము , దుల్లీ చేరుకోకుండా నిరోధించటానికి రీచ్ లో మరియు చుట్టుపక్కల ఉన్న తోటలలో హరితవనం పెంపకాల కోసం కేటాయింపు ప్రణాళికలు చేయబడినది సో ఈ రకంగా రీచ్ లో పనిచేసే కార్మికులకు కూడా భద్రత పరంగా కూడా భద్రత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు మరియు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కి ఇతర ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ప్రచార సంస్థలు పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది మైనింగ్ సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు



**చాగల్లు ఫిబ్రవరి 13 సూర్య న్యూస్ :** చాగల్లు మండలం ఊనగట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం మార్కొండ పాడు సెక్టార్ లోని అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భీ పడాయి భీ అనే కార్యక్రమంపై శిక్షణ తరగతులను నిర్వహించారు మండల విద్యాధికారి సి.హెచ్ సుభాకర్ కార్యక్రమంను ప్రారంభించారు ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ జి. శిరీష పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

### దేపంగి వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా

## తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకలు



**అశ్వాపురం ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామంలో దేపంగి వెంకటరమణ వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా తుళ్లూరి బ్రహ్మయ్య పుట్టినరోజు వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ తుళ్లూరు బ్రహ్మయ్య గారు 40 సంవత్సరాలు రాజకీయ జీవితంలో అశ్వాపురం మండలానికి ఎనలేని సేవలు చేశారని గొప్ప మనసున్న మనిషి అని అంత గొప్ప వ్యక్తి బర్డే వేడుకలు ఈరోజు నా చేతన మీద జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్రు నరేష్, గొడ్ల నరసింహారావు, రమేష్, రావులపల్లి నాగేశ్వరరావు, నందిపాటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న పంచాయతీ సెక్రెటరీ పై

## చర్యలు తీసుకోవాలి: విజయ భాస్కర్

**డోన్ ఫిబ్రవరి 13 సూర్య న్యూస్** గ్రామీణ ప్రాంతాల లో పాకి పని చేసే కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వాలని ఆర్మీ విజయ భాస్కర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం ప్యాపిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ శ్రీనివాసులు కు బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకోట విజయభాస్కర్ మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలో గ్రామీణ ప్రాంతాలలో పాకి పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వాలి ఎందుకంటే ఎటువంటి గ్రామ ప్రజలు మురికి కాలువల నుండి వివిధ చెత్త చెడు పదార్థాలను అన్ని కూడా వారు శుభ్రంగా ఉండే విధంగా పనిచేస్తున్న కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం వెంగళంపల్లి గ్రామంలో సంవత్సరం పాటు పనిచేస్తే కేవలం రెండు మూడు నెలలకు మాత్రమే జీతాలు ఇస్తూ మిగతా నెలలకు ఇవ్వకుండా ఈ ఈ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి పంచాయతీ సెక్రెటరీ సుబ్బమ్మపైన శాఖ పరమైన చర్యలు తీసుకుని విచారణ చేసి ఆమెను విధుల నుండి తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ప్రతి గ్రామంలో ఉండే కార్మికుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు సుధాకర్ సురేష్ లు పాల్గొన్నారు.



## అడవి పై హక్కు ఆదివాసీలకే కల్పించాలి

**అటవీ సంపదలను పెట్టుబడిదారులకు కట్టబెట్టే ఆలోచన విరమించుకోవాలి**


**దండకారణ్యంలో ఆదివాసీలపై కేంద్ర బలగాలు సాగిస్తున్న మారణకాండను ఆపాలి**

**రంపచోడవరం ఫిబ్రవరి 12సూర్య న్యూస్:** అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ (యం.యల్ )న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన ధర్నాజరిగింది ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా ఏర్పడిన వామపక్ష, దళిత, ఆదివాసి, హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకురంపచోడవరం లో ధర్నా జరిగింది.ఈ ధర్నాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ,ఏఐకేఎంఎస్ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ ధర్నాలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులుపల్ల వెంకట నాయుడు, బొజ్జి రెడ్డి, శ్రీదేవి, పాపన్న%ఖఅఎం% జిల్లా నాయకులు పాలెపు రామారావు దొర తదితరులు పాల్గొన్నారు.ఈ ధర్నాలో పి. వెంకట నాయుడు మాట్లాడుతూ మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర బలగాలు ఆదివాసీలపై యుద్ధం ప్రకటించాయని, ఆదివాసీలపై మారణకాండను సాగిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. అటవీ సంపదలను పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికే ఆపరేషన్ కగార్ ను అమలు చేస్తుందని విమర్శించారు.మావోయిస్టుల సమస్య శాంతిభద్రతల సమస్య కాదని, అది సామాజిక, ఆర్థిక, రాజకీయ నేపథ్యం కలదని గుర్తు చేశారు. ఎన్కౌంటర్ల ద్వారా నక్సలైట్ల సమస్యను పరిష్కరించలేరని, పెరుగుతున్న నిరుద్యోగాన్ని, పేదరికాన్ని, అసమానతలను, ప్రజలపై సాగుతున్న దోపిడీ, పీడనలను అంతమొందించకుండా నక్సలైట్ల సమస్య పరిష్కారంకాదనిహెచ్చరించారు.మావోయిస్టులు అంతమైనంత మాత్రాన ప్రజల సమస్యలు పోవని, ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మరో రూపంలో తమ పోరాటాన్ని ఎక్కు పెడతారని హెచ్చరించారు. విదేశీ సైన్యంతో పోరాడాల్సిన కేంద్ర బలగాలు తన దేశ పౌరులైన ఆదివాసీలపైనే అంతిమయుద్ధం చేయడం గర్హనీయం అన్నారు. మోడీ, అమిత్షాల నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం తమ ఫ్యాసిస్ట్ విధానాలతో దేశ ప్రజల పైనే యుద్ధం చేస్తుందని విమర్శించారు.ఆదివాసీలపై యుద్ధం ఆపాలని, కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని, అడవి పై ఆదివాసీలకే హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.



## బీజేపీ అధ్యక్షులు నాగల శివకుమార్ ఆధ్వర్యంలోమండల కమిటీ

**రాజమహేంద్రవరం (రూరల్) ఫిబ్రవరి 13 సూర్య న్యూస్:** బిజెపి 1వ మండలం అధ్యక్షులు నాగల శివకుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీ స్తానిక కొంతమూరు గ్రామం పరిధి,లోని సాంటోరియం,వద్ద, మండల కమిటీ మండల వైస్ ప్రెసిడెంట్లు, ఆకులు నరసవేని, మల్లివలస,రాంబాబు, తిప్పర్తి జ్యోతి, సునీత వర్మ,, రాయుడు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి, బోటా నాగమణి కండెల్ల సురేష్, కోశాధికారి మురముళ్ళ ఆనంద్ కుమార్, కార్యదర్శులు కోడి నాగలక్ష్మి, వి దుర్గారావు,, అడపా నాగమణి,గుంజే నాగరాజు, ప్రకటించారు బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బాధ్యతలు తీసుకున్న వారికి దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ విధివిధానాలకు అనుగుణంగా అందరూ క్రమశిక్షణతో మెలగాలని పిలుపునిచ్చారు అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా బాధ్యతలు నిర్వహించాలని కోరారు, కో, కన్వీనర్ యానాపు ఏసు బాధ్యత తీసుకున్న వారికి శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మణి కుమార్ ఆధ్వర్యంలో ముప్పై మంది పార్టీ లో చేరారు. ఎన్ వి బి ఎన్ ఆచారి, బివి రామారావు, చిట్టూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**కర్నూలు ఫిబ్రవరి 13సూర్య న్యూస్** మండల పరిధిలో ని బి తాంద్రపాడు గ్రామం లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాలు 28వ రోజు కొనసాగుతున్నాయి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంత కుమారి ఆదేశాల మేరకు నిర్వహించారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె రవీంద్ర కుమార్, పర్యవేక్షణలో రోడ్డు భద్రత సదస్సు కొనసాగింది, ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు, సర్వేర్స్, ఇన్సూరెన్స్ ఏజెంట్లు మరియు డ్రైవర్లు, ప్రజలు వాహనదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా, డ్రైవర్లకు వాహనాదారులకు రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంపూర్ణ అవగాహన కల్పించరు. అనంతరం ఇన్సూరెన్స్ కంపెనీల మేనేజర్లు మాట్లాడుతూ వాహనదారులు వాహనలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ ను కట్టుకోవాలని వాహన యజమానులకు తెలియజేశారు. వాహనానికి సంబంధించిన రికార్డు కరెక్టుగా ఉండి ఇన్సూరెన్స్ ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వాహంలో ఉండే మనుషులకు మరియు వాహనం ఎదుటివారికి గాయపడిన, చనిపోయిన వారికి ఇన్సూరెన్స్ కంపెనీ వారు గాయపడిన, చనిపోయిన, కుటుంబానికి ప్రమాద బీమాను అందిస్తారు. వాహన రికార్డులో ఏ ఒక్కటి లేకున్నా ప్రమాద బీమా వర్తింపదని వారు





అన్నారు. కొత్త వాహనాలు కోన్నప్పుడు ఫుల్ ఇన్సూరెన్స్ కట్టిస్తారు, దాని తర్వాత రెండు మూడు సంవత్సరాల తర్వాత వాహనాలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ను తప్పనిసరిగా కట్టుకోవాలని యజమానులకు తెలిపారు. వివాహనాలకు ఇన్సూరెన్స్ కట్టేటప్పుడు వాహనానికి సంబంధించిన రికార్డు అనగా ఆర్సి బుక్, పొల్యూషన్, రోడ్డు పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రాష్ డ్రైవింగ్, అధిక వేగం అత్యంత ప్రమాదకరమన్నారు, వాహనదారులు మత్తు పదార్థాలు, మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదన్నారు, ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాం డ్రైవింగ్ చేయడం ఎంతో ప్రమాదకరమన్నారు. అదే విధంగా కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ను ధరించడం దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ సర్వేర్ ఎంఎ ఆఫీజ్, ఎమ్మెస్ఎ మోటర్ కంపెనీ మేనేజర్స్ షకీల్ అహ్మద్, ఇలియాజ్ అహమ్మద్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ కృష్ణ, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ శబజ్ మహమ్మద్, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ సుంకన్న, బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ సేల్స్ విజయ్ కుమార్, సేల్స్ మేనేజర్ మహబూబ్ బాషా, ఇఫ్కో టోకియా క్లెయిమ్స్ మేనేజర్ ఇంతియాజ్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్ ఎం బి సుధాకర్ రెడ్డి. నాగరాజు నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి. బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుల్లు చలపతి, వి. విజయ భాస్కర్, మరియు హోమ్ గార్డ్లు. డ్రైవర్లు మరియు యజమాన్యం, ఇతర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.